ప్రజాశక్తి ఆదివారం అనుబంధం

స్నేహ

జూన్ 1, 2008

కథా నిలయం
శ్రీకాకుళం

భలె...భలె రేడియో బంగారు రేడియో

హ్యాపీబర్త్‌డే

(2008 జూన్-1నుంచి-2008 జూన్-7వరకు)

పి. జనశ్రీ(లక్కీ)
1సం॥, జూన్-1
కీరన-శ్రీనివాస్
పటేల్‌గూడ-రంగారెడ్డి

ఆకాశ్
8సం॥, జూన్-2
నాగమణి-వెంకటేశ్వరరావు
బురహాన్‌పురం-ఖమ్మం

ఎ. జయదీప్
9సం॥, జూన్-3
కవిత-వెంకటనారాయణ
బురహాన్‌పురం-ఖమ్మం

ఆర్. వెంకట పూర్ణేష్
2సం॥, జూన్-6
గౌతమి-శేషగిరిరావు
బురహాన్‌పురం-ఖమ్మం

బి. సృజన
4సం॥, జూన్-6
రామలక్ష్మి-శ్రీనివాస్
సామర్లకోట-తూ॥గో॥

జి. సుహాస్
6సం॥, జూన్-6
సుకన్య-రామకిషోర్
అమెరికా

ఎల్. మానస
1సం॥, జూన్-6
లక్ష్మి-మారయ్య
కడప

పి.ఆమని
6సం॥, జూన్-7
జ్యోతిర్మయి-నాగేశ్వరరావు
చొప్పకట్లపాలెం-ఖమ్మం

కె. అక్సాగ్రేస్
2సం॥, జూన్-2006
సునీత-కోటేశ్వరరావు
రావినూతల-ప్రకాశం

కె. జయంత్
3సం॥, జూన్-2005
సునీత-కోటేశ్వరరావు
రావినూతల-ప్రకాశం

చైతన్య మానవి
5సం॥, జూన్-7
శ్రీలత-మధు
విజయనగరం

షణ్ముఖప్రియ
లక్ష్మిచైతన్య-రామకృష్ణారెడ్డి
మున్నంగి-గుంటూరు

బి. రవితేజ
1సం॥, జూన్-2007
లత-రమేష్
నాయుడుపేట-ఖమ్మం



రైతుల స్థితిగతులు బాగుపరచాలి

మన అతిథి

పేరు	:	పోలి రాఘవరెడ్డి
తల్లిదండ్రులు	:	వెంకటమ్మ, వెంకటరెడ్డి
పుట్టిన స్థలం	:	తిరుమలయ్య గారి పల్లె, కడపజిల్లా
చదువు	:	ఎం.ఎస్.సి (అగ్రి), పిహెచ్‌డి
స్ఫూర్తి	:	తల్లిదండ్రులు
వృత్తి	:	ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయం ఉపకులపతి
పదవులు	:	పరిశోధనా సంచాలకులు (2005-2008), ప్రధాన శాస్త్రవేత్త (వరి) (1997-2005), సీనియర్ శాస్త్రవేత్త (1982- 1997), అసోసియేట్ ప్రొఫెసర్ (1987-89), అసిస్టెంట్ ప్రొఫెసర్ (1981-1982),
అవార్డులు	:	వ్యవసాయ విశ్వవిద్యాలయంచే ఉత్తమ శాస్త్రవేత్త (నెల్లూరు/ పశ్చిమ గోదావరి జిల్లాల కలెక్టర్ల ద్వారా)
ఇష్టపడేవి	:	అంకిత భావంతో పని చేయడం
ఇష్టంలేనివి	:	ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం
లక్ష్యం	:	సాంకేతికంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ ఉన్నతాభివృద్ధికి కృషి చేయడం

వ్యవసాయ రంగంలో విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దాల్సిన అవసరం వుంది. అదే విధంగా సాంకేతికపరంగా ఉత్తమ విద్యను విద్యార్థులందరికీ అందించాలి. ఉత్తమ పరిశోధనా ఫలితాల ద్వారా లాభసాటి వ్యవసాయాన్ని రూపొందించాలి. గ్రామీణ ప్రాంతాల్లో ఆరుగాలం శ్రమించి వ్యవసాయాన్ని ముందుకు తీసుకెళ్ళే రైతుల స్థితిగతులను బాగుపరచాలి. అందుకు మంచి వ్యవసాయ పరిశోధనా ఫలితాల ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దేందుకు అకుంఠిత దీక్షతో మనందరం కృషి చేయాలి.

ఈ సంచికలో....

టపా ... 2
ఆరోగ్యం ... 4
సీరియల్ ... 8
సినిమా ... 10
సలహాలు ... 11
బాలనేస్తాలు ... 12
అట్టమీది కథ ... 14

ఇంకా...



విజ్ఞాన వీచిక ... 3
ఛలో అంగారక గ్రహం

మంచిపుస్తకం ...6
సమాచార ఖజానా
మేధకు నజరానా

లాహిరి... లాహిరి ... 20
మనసా... తెలుసా ... 22
రుచి ... 23
కొత్త పుస్తకాలు ... 24

కథ ... 18
వాస్తవికత



కవర్ విశ్లేషణాత్మకంగా వుంది

అట్టమీది కథగా "గుడ్డి గుర్రాలకు భారీ దాణా" వాస్తవికంగా, విశ్లేషణాత్మకంగా ఉంది. 'విజ్ఞాన వీచికలో' అందించిన వివరాలను బట్టి... భూకంపాల సమయాన్ని గాని, ప్రాంతాన్ని గాని ఖచ్చితంగా చెప్పడం కూడా ప్రస్తుత మానవమేధకు అందని విషయమన్న 'చేదు నిజం' భయభ్రాంతులకు గురి చేసే విధంగా ఉంది. 'చేప'కే ఫుట్‌బాల్ ఆడడం నేర్పిన కాలిఫోర్నియా వాసి "డీన్ పామెర్లూ"ను అభినందించి తీరాల్సిందే!.... 'చూద్దామా'లో మౌంట్ అబు అందాలను చూసి ఎంతో ఆనందించాం. "ఆరోగ్యం" శీర్షిక ద్వారా, మెదడుకు రక్త ప్రసరణ జరగకపోతే ఏమవుతుందో, అటువంటప్పుడు ఏఏ జాగ్రత్తలు పాటించాలో డా॥ వేముల శ్రీకాంత్ గారు సవివరంగా తెలియజేశారు. "బాల నేస్తాలు"లో సాహిల్ అందించిన 'తలమీది పుస్తకం' వంటి చిన్నారుల ఆటలను, మరిన్ని తెలియజేస్తారని ఆశిస్తున్నాం. కింది స్థాయిలో ఉన్న వారి సమస్యల్ని మానవత్వంతో పరిష్కరించాలని వక్కాణించిన మన అతిథి చొప్పల రత్నం గారి అభిప్రాయం ఉన్నతంగా ఉంది.

నేమాన సుభాష్ చంద్రబోస్,
ఇలిసిపురం, శ్రీకాకుళం.

బాలల కథ ఆకట్టుకుంది

ఆదివారం స్నేహ వల్ల నవరసాలు అందుతున్నాయి. ముఖ్యంగా పిల్లలకోసం చాలా శ్రద్ధాసక్తితో శీర్షికలు వేస్తున్నారు. కార్టూన్లు అలరిస్తున్నాయి. 'అమెరికన్ దేగ' సీరియల్ శ్లాఘనీయం. మణిరత్నం సినిమా కబుర్లు బాగా అలరించాయి. అట్టమీది కథ ఎంతో విశ్లేషణాత్మకంగా సాగింది. ఈ వారం కథ ఎంతో పోరదర్శకంగా సాగింది. సత్యజిత్‌రే గూర్చిన ప్రత్యేక వ్యాసం అలరించింది. విజ్ఞాన వీచికతో సహా కొత్త పుస్తకాలు నచ్చాయి. బాలల కథ 'పగటి కల' ఆకట్టుకుంది.

హుమ్మాయూన్ సంఘీర్,
గోపాల్ పేట, నిజామాబాద్.

స్పందింపచేసిన సత్యజిత్‌రే

మన దేశంలో సినిమా పండితులకు కొదవలేదు. సృజనాత్మకతతో చిన్న పాయింట్‌తో చిత్రాలు నిర్మించి దర్శకత్వం వహించి ప్రపంచదేశాలకు పాఠాలు చెప్పే వారు. అలనాటి సినిమా ప్రపంచంలోని కొద్ది మంది మాత్రం, జీవితాంతం చెప్పుకోదగ్గ వారున్నారు. సత్యజిత్‌రే ఒక జ్ఞాపకం మాత్రమే కాదు. నిన్న, నేటి, రేపటి సినీ జీవులకు ఒక మార్గదర్శకుడు. అంతేకాదు. గొప్ప పరిశోధనాత్మక గ్రంథాలు రాయాలనుకునే వారి పాలిట వెండితెర మహాశక్తి! ప్రకృతి సహజంగా మానవ సమాజంలో జరిగే సంఘటనలు సత్యజిత్‌రే చిత్రీకరించినంత గొప్పగా, మరే దర్శకుడు చిత్రీకరించలేదనడానికి నిదర్శనం నిత్య నూతన చిత్రం పథేర్ పాంచాలి. ఈ చిత్రం చూశాక నాలో రచయిత, దర్శకుడు, నటుడు, బయటకు వచ్చారు. పేదరికం, ఏడుపు గోలలు, కామెంట్స్ సమాజంలో తొలి రోజుల్లో ఏదో రూపాన వుంటాయి. ప్రేమ ఒక లెక్క! సంతోషం గుణకారం, దుఃఖం భాగాహారం, స్నేహం కూడిక శతృత్వం తీసివేత ప్రేమించబడటానికి వ్యక్తిత్వం ఎంత అవసరమో ప్రేమించడానికి హృదయం అంతే అవసరం. సత్యజిత్‌రే సిన్మాలలో ఈ విశేషణలు ఎన్నో ఉన్నాయి. ఈ వారం ఆయన వ్యాసం ఎంతో స్పందన కలిగించింది.

జె. సుధాకర్ పట్నాయక్,
కాకినాడ, తూ.గో. జిల్లా.

కంపెనీ సిఇఓల హవా తెలుసుకున్నాం

తాము పని చేస్తున్న కంపెనీలు నష్టాలలో కూరుకుపోయినా దర్జాగా కోట్ల రూపాయల ఆదాయాన్ని స్వీకరించే అంతర్జాతీయ కంపెనీల సిఇఓల గురించి 18.5.08 నాటి ఆదివారం అనుబంధంలో అట్టమీది కథ ద్వారా తెలుసుకున్నాం. అతి తక్కువ గంటల సమయాన్ని జాబ్‌కు కేటాయించే సిఇఓలతో పోల్చితే ఆ సంస్థ కార్మికులకు అతి తక్కువ జీతాలు ఇవ్వడం బాధనిపించింది. ఇప్పటికైనా ఎఫ్‌బిఐ వారి విచారణ ప్రారంభం కావడం సంతోషం. దీని ద్వారా సిఇఓల ధన దాహానికి అడ్డుకట్ట పడగలదని భావిస్తున్నాం. అలాగే 'లాహిరి లాహిరిలో...' శీర్షికలో డా॥ జె.పి. వైద్య గారి మాటల్లో సత్యజిత్‌రే గురించీ, వారిచే నిర్మితమైన పథేర్ పాంచాలి, అపరాజిత్, మొదలగు చిత్రాల విశేషాలను గురించి తెలుసుకున్నాం. సినిమా కబుర్లు.... శీర్షికలో నాయకుడు, రోజా వంటి హిట్ చిత్రాలను అందించిన మణిరత్నం మనోభావాలను తెలుసుకున్నాం. మరిన్ని వివరాలకై ఇంకో పేజీ కేటాయిస్తే బాగుండేది. ధన్యవాదాలు.

గొల్లమందల సురేష్‌కుమార్,
సీతారాంపురం, ఖమ్మం.

చేప తెలివికి జోహార్లు

ఎస్వీ యూనివర్సిటీకి రత్నం లాంటి వైస్‌ఛాన్సలర్ ఉంటే ఇంకేం కావాలి? మౌంట్ అబూ స్వర్గధామంలాంటిది. మణిరత్నంలో ప్రచార ఆర్భాటం తక్కువ. మణిపూసల వంటి చిత్రాలు తీశారు. ఏమి చేసినా మెదడు చెడకూడదు. సత్యజిత్‌రే సత్యాన్ని కనుగొన్నారు. తీవ్ర భూకంపాల నుంచి ప్రకృతిని కాపాడమనటం ఒకటే మార్గం. చేప తెలివికి జోహార్లు. చేప తోక జడ, చతురంగా ఉంది. జడల సంస్కృతిని, కాపాడుకోవాలి.

వాస్తు రామచంద్ర,
రాంజీనగర్, నెల్లూరు.

గుడ్డి గుర్రాలకు భారీ దాణా... ఇచ్చినందుకు ధన్యవాదాలు

ప్రజాశక్తి ఆదివారం అనుబంధం మే 18న స్నేహలో ఈ ప్రపంచాన్ని పరిపాలిస్తున్నది ఎవరంటే అమెరికా వారని ఎవరైనా చెబుతారు. కారణం నిజమైన డాలర్ విలువ అమెరికాలోనే ఉంది. అట్టమీది కథలో గుడ్డి గుర్రాలకు భారీదాణా అంటూ మాకు అర్థమైన రీతిలో అందించినందుకు ధన్యవాదాలు. అమెరికా అధ్యక్షుడు జార్జి డబ్ల్యు బుష్ భారత్‌లోని మధ్య తరగతి తిండిపోతులుగా మారిపోయినందున ప్రపంచంలో ఆహార ధరలు పెరిగాయని ఎందుకు నోరు పారేసుకుంటున్నాడో తెలియదు. నిజానికి సకల సంక్షోభాలకు మూలం అమెరికా. అది ఇరాక్‌లో సామాన్యులపై కిరాతక దాడులు జరిపినా ఆహారంకోసం హైతీలో జనం కొట్లాటలకు దిగినా కారణం అమెరికా అనుసరిస్తున్న విధానమే అని మా కళ్లకు కట్టినట్లుగా వర్ణించారు. ఇంకా కార్మికుడికి సిఇఓకి ఎంత తేడానో వివరించారు. ఫోర్బ్ పత్రిక 2007లో వెల్లడించిన వివరాల ప్రకారం సాధారణ అమెరికా పౌరుడు పొందే వేతనం తెలుసుకున్నాం. ఒక ఉద్యోగి సాధారణ కార్మికుడు వంటి వాడు కాదు అని తనకు కంపెనీ కల్పించే రాయితీ విధానాన్ని ఓ ప్రత్యేకమైన శైలిలో అందించారు. పని చేయకపోయినా ప్రతి ఫలం అంటూ కొన్ని కంపెనీలు అసలు పని చేయక పోయినా లేదా రోజుకు కేవలం రెండు గంటలే పని చేసినా పలు రూపాల్లో మిలియన్ల డాలర్లు చెల్లిస్తున్నాయన్నది నమ్మలేని నిజం. గుర్రం గుడ్డిదైనా దాణాకు లోటులేదన్నమాట ఖచ్చితంగా నిర్థారణ అయింది. ఓ మంచి పుస్తకంలో 'అభివృద్ధి జపమా అట్టడుగు జపమా' అంటూ అభి వృద్ధి, పేదరికం గురించి మంచి సమీక్షను అందించిన "తెర" గారికి నమస్సులు. శరీరంలోని అవయ వాలన్నీ సక్రమంగా పని చేయాలంటే వాటికి రక్త ప్రసరణ అవసరం. రక్త ప్రసరణ తప్పితే ఆ భాగం దెబ్బతింటుంది. 'ఆరోగ్యం' లో మెదడుకు రక్త ప్రసరణ జరగక పోతే ఏ విధంగా ఉంటుందో చక్కగా వివరించారు. విలువైన సత్యాలను స్నేహలో ముద్రించి నందుకు ధన్యవాదాలు.

కర్రా వరప్రసాద్,
యలమర్రు, కండ్రిక.



విజ్ఞాన వీచిక

ఛలో అంగారక గ్రహం

కథా నిలయం
శ్రీకాకుళం

ఎస్. వెంకట్రావు



ఫోనిక్స్ ప్రయోగంలో శాస్త్రవేత్తలకు ఆసక్తి కలిగించే మరో ముఖ్యమైన అంశం కూడా ఉంది. మొట్టమొదటి సారిగా అంగారకునిమీద నీళ్ల అన్వేషణకోసం ఈ నౌక వెళుతోంది. 2002లో అమెరికా పంపిన 'మార్స్ ఒడిస్సే ఆర్బిటర్' నౌక అంగారకుని చుట్టూ తిరుగుతూ ఉత్తరాది ఆర్కిటిక్ మైదానాల్లో భూమి పొరల కింద విస్తారమైన జలరాశి ఉందని తెలిపింది. అయితే ఆ జలరాశి గడ్డకట్టిన మంచురూపంలో ఉంది. నేలలో మనిషి చేతులకు అందే లోతులోనే మంచు ఉందని కూడా అది తెలిపింది. దాంతో ఆ మంచును వెలికి తీసి పరిశోధించడానికి ఫోనిక్స్ లాండర్‌ను పంపారు.

అంగారక గ్రహం మీద నీటి జాడ తెలుసుకోవడం కోసం, అక్కడ జీవజాలం నివసించడానికి అనువైన ప్రదేశం ఉందేమో ఆరా తీయడం కోసం పదిమాసాల క్రితం అమెరికా అంతరిక్ష సంస్థ 'నాసా' పంపిన వ్యోమనౌక 'ఫోనిక్స్' గత నెల 25న ఆ గ్రహంమీద జయప్రదంగా 'అడుగిడి' అందర్నీ ఆనంద పరిచింది. ఇదివరలో అంగారక గ్రహం మీదికి అనేక నౌకలు పంపారు. వాటిలో కొన్ని గ్రహోపరితలం మీద దిగేవి కాగా మరికొన్ని గ్రహం చుట్టూ పరిభ్రమిస్తూ అక్కడి నుండి సమాచారాన్ని పంపాయి, కొన్ని ఇంకా పంపుతున్నాయి. అంగారక గ్రహోపరితలం మీద దిగిన వ్యోమనౌకల్లో కూడా రెండు రకాలున్నాయి. కొన్ని రోవర్స్ మరికొన్ని లాండర్స్. రోవర్స్ గ్రహోపరితలం మీద దిగిన తరువాత కొంతదూరం ప్రయాణం చేస్తాయి. దానివల్ల ఉపరితలం మీద ఒకే ప్రదేశం గురించి కాకుండా తాము కోరుకునే ప్రదేశాల నుండి సమాచారం సేకరించడానికి శాస్త్రవేత్తలకు వీలవుతుంది. లాండర్స్ అలా కాదు. అవి దిగిన చోటనే ఉంటాయి. ఎటూ కదల లేవు. రోవర్స్, లాండర్స్ పరికరాల్లో తేడాలుంటాయి. రోవర్స్ గ్రహోపరితలం మీద ప్రయాణిస్తాయి కాబట్టి దానికి సంబంధించిన పరికరాలు అందులో ఎక్కువగా ఉంటాయి. కాని లాండర్స్‌లో ఈ పరికరాలకు బదులు శాస్త్ర పరిశోధనా పరికరాలు ఎక్కువగా ఉంటాయి. గతంలో 2003 జూన్ 10న నాసా ప్రయోగించిన 'స్పిరిట్' అనే రోవర్ 2004 జనవరి 25న అంగారకునిపై దిగింది. 2003 జూలై 7వ తేదీన ప్రయోగించిన 'ఆపర్చ్యునిటీ' రోవర్ 2004 జనవరి 25న అంగారకునిపై దిగింది. ఈ రెండూ అంగారకుని ఉపరితలంపై దిగి అటూ ప్రయాణించాయి. కాని మొన్న అంగారకునిపై దిగిన 'ఫోనిక్స్' రోవర్ కాదు, లాండర్ మాత్రమే. అది గ్రహంపై ఒకే చోట ఉండి పరిశోధనలు చేస్తుంది. ఫోనిక్స్‌కు ముందు 2005 ఆగస్టు 12న నాసా పంపిన ఒక సమాచార సేకరణ ఉపగ్రహం 2006 మార్చి 10న అంగారక గ్రహాన్ని చేరుకుంది. కాని అది గ్రహం చుట్టూ పరిభ్రమిస్తోంది. అందుకే దాన్ని 'ఆర్బిటర్' అంటారు. అంటే 'కక్ష్యలో పరిభ్రమించేది' అని అర్థం.

గత ఏడాది ఆగస్టు 4న అమెరికాలోని కేప్ కానెవరాల్ వైమానిక కేంద్రం నుండి అతి భారీ డెల్టా రాకెట్ సహాయంతో ప్రయోగించబడిన ఫోనిక్స్ వ్యోమ నౌక ఈ పదిమాసాల కాలంలో 42.2 కోట్ల మైళ్లు ప్రయాణించి మే 25న గంటకు 13,000 మైళ్ల (21,000 కిలోమీటర్ల) వేగంతో అంగారక గ్రహ వాతావరణంలోకి ప్రవేశించింది. అలా ప్రవేశించిన 7 నిమిషాల్లోనే థ్రస్టర్లు, ప్యారాచూట్ల సహాయంతో దాని వేగాన్ని గంటకు 5 మైళ్ల వేగానికి తగ్గించారు. అంగారకునిపై అది దిగిన కొద్ది సెకన్లలోనే దాని నుండి భూమికి సంకేతాలు రావడం ఆరంభించాయి. అంగారక గ్రహయానంలో ఆ గ్రహంమీద వ్యోమనౌకను దింపడమే అత్యంత క్లిష్టమైన విషయం. సరిగ్గా ఈ సమయంలోనే ప్రపంచంలోని అనేక దేశాల ఉపగ్రహాలు విఫలమైన ఘటనలు ఉన్నాయి. అందుకే దీన్ని అంగారక గ్రహ 'బెర్ముడా ట్రయాంగిల్' అంటారు. కాని ఈ అవరోధాన్ని అధిగమించి ఫోనిక్స్ అక్కడ అత్యంత శీతలమైన ఉత్తర మైదానాల్లో, నిర్దేశించిన ప్రదేశంలో దిగడం అందరికీ ఆనందాన్నిచ్చింది.

సూర్యుని చుట్టూ తిరుగుతున్న అష్ట గ్రహాలూ, అనేకానేక గ్రహగోళాలూ, గ్రహశకలాలూ మొదలైన వాటిలో ఒక్క భూమి మీద మాత్రమే జీవులున్నాయనీ, ద్రవరూపంలో నీరు ఉందనీ ఇప్పటివరకు మనకు తెలుసు. అయితే గ్రహాలన్నిటిలోకీ అంగారక గ్రహం భూమికి కాస్త దగ్గర పోలికలు కలిగి ఉంది. అక్కడ మనుషులు జీవించడానికి కాకపోయినా, దిగడానికి అనువైన వాతావరణం ఉంది. కాబట్టి అంగారక గ్రహానికి మానవులను పంపడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మనుషులను పంపడానికి ముందు యంత్రాలను పంపి అక్కడి వాతావరణమేమిటో, నేల స్వభావం ఎలా ఉందో తెలుసుకోవాలి కాబట్టి 1960 నుండి ఈ ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంగారకుని మీదకు వ్యోమనౌకలు పంపడానికి నాటి సోవియట్ యూనియన్, అమెరికా పోటీపడ్డాయి. 1960లో మొట్టమొదట అంగారకునిపైకి వ్యోమనౌకను ప్రయోగించిన సోవియట్ వరుసగా వైఫల్యాలు ఎదుర్కొన్నది. ఆలస్యంగా ప్రారంభమైనా అమెరికా ఈ విషయంలో

తరువాయి 7వ పేజీలో....

ఆరోగ్యకరమైన ఆహారం

డా॥ నరసింహారావు,
పౌష్టికాహార నిపుణులు,
ఉస్మానియా హాస్పిటల్,
హైదరాబాద్.

ఆహారం విషయంలో తెలిసి కొన్ని తెలియక కొన్ని పొరపాట్లు చేస్తుంటాం. అదెలా అంటారా! ఆరోగ్యానికి చేటు చేసే పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం... మంచి చేసే వాటిని నిర్లక్ష్యం చేయడం అన్నమాట. కొంచెం తెలివితేటలు ఉపయోగిస్తే...మనం రోజూ తీసుకొనే ఆహారంలో కొద్దిపాటి మార్పులు చేస్తే...ఆరోగ్యంగా వుంటాం. ఆ వివరాలు... ఈ వారం ప్రత్యేంగా మీకోసం...



ప్రధానంగా మనం రైస్ తీసుకుంటుంటాం. రైస్‌లో కాల్షియం చాలా తక్కువగా వుంటుంది. అందుకే ప్రధాన ఆహారపదార్థాలను మారుస్తుండాలి. గోధుమ, జొన్న, సజ్జ....ఇలా.

❖ ఒక భాగం రైస్ వుంటే 1/5 పప్పు వుండాలి. అలాగే కూరలు కూడా ఎక్కువగా తీసుకోవాలి.

❖ జబ్బు పడితేనే పళ్లు తినాలనుకుంటారు కొందరు. కానీ ఆరోగ్యంగా వున్నవారు కూడా పళ్లు తినాలి.

❖ పాలు, పెరుగు శరీరానికి అవసరం. నలుగురు కుటుంబసభ్యులున్న కుటుంబం కనీసం లీటరు పాలు ఉపయోగించాలి.

❖ టీ, కాఫీ గంట గంటకు తాగడం మానేయాలి. దీని వలన ఆకలి మందగిస్తుంది.

❖ పెరిగే పిల్లలకు పావు లీటరు పాలు, పాల ఉత్పత్తులు అవసరం. అలాగే 50 గ్రాముల ఆకుకూరలు, 100 గ్రాముల కూరగాయలు అవసరం.

❖ ఉప్పు ఎక్కువ వాడితే ఆరోగ్య సమస్యలొస్తాయి. దీనివల్ల శరీరంలో నీటిని నిల్వ వుంచే గుణం తగ్గుతుంది. ఉప్పు లేకుండానే మజ్జిగన్నం తినొచ్చు.

❖ కొంతమంది పచ్చళ్లను అన్నంలో ఎర్రగా కలుపుకొని తింటుంటారు. కానీ అంత పచ్చడి తినడం మంచిదికాదు. ఎందుకంటే ఊరగాయ నిల్వ వుండడానికి ఉప్పు ఎక్కువగా కలుపుతారు. అందుకే కొద్దిగా ఊరగాయను మజ్జిగన్నంలో నంజుకోవచ్చు.

❖ ఉప్మాకు బొంబాయి రవ్వ మాత్రమే వాడుతుంటాం. బన్సీ (గోధుమ) రవ్వ కూడా వాడుకోవచ్చు. కారణం .... ఇది మెల్లగా అరుగుతుంది. దాంతో తొందరగా ఆకలి కాదు.

❖ గుడ్డు ఉడికించిన వెంటనే తింటే మంచిది.

❖ చేప అందరికీ మంచిది. ఉప్పు చేప కంటే పచ్చి చేప మంచిది.

❖ స్కిన్ లెస్ చికెన్ మంచిది.

❖ డాల్డాతో బిస్కెట్లు చేస్తుంటాం. అలాగే బంధువులు ఎవరైనా వస్తే డాల్డాతో స్వీట్లు, ఉప్మా చేస్తుంటాం. ఈ డాల్డా చెడ్డ కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. మంచి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.

❖ అన్నం ఎప్పుడైనా వేడిగా వున్నప్పుడే తినేయాలి. అలాగే ఒక టైమ్ ప్రకారం తినడం కూడా అలవాటు చేసుకోవాలి. ఉష్ణ ప్రాంతాలలో ఆహారం త్వరగా చెడిపోతుంది. చల్లారిన ఆహార పదార్థాలను వేడిచేసుకు తినడం మంచి పద్ధతి కాదు.

❖ ఖరీదైన యాపిల్‌లో వుండే 'సి' విటమిన్ చవగ్గా అందుబాటులో వుండే జామపండులోనూ లభిస్తుంది.

❖ ఒకసారి అన్నం తింటే వచ్చే బలం ఒక్క అరటిపండులో వస్తుంది. దీన్ని బట్టి పళ్లు తినడం ఎంత మంచిదో తెలుస్తోందికదా.

❖ కొందరు వంట నూనెను బాగా ఎక్కువగా వాడేస్తుంటారు. కానీ ఒక లీటర్ నూనె నలుగురు సభ్యులున్న కుటుంబం పది రోజులు వాడుకోవచ్చు. అలాగే పిండివంటలకోసం ఉపయోగించిన నూనెను మళ్లీ ఫ్రెష్ నూనెలో పోసేస్తుంటారు. దీనివల్ల ఆ నూనె కూడా కలుషితమౌతుంది. అందుకే అర్థగంట సేపు మరిగిన నూనెను విడిగా సీసాలో పోసుకొని పోపు పెట్టుకోవడానికి వాడుకోవచ్చు. అలాగే రైస్ ఆయిల్ మంచిది.

❖ బయట పదాం ఎందుకు తినకూడదంటామంటే... మరిగిన నూనెలోనే మళ్లీ కొత్త ప్యాకెట్ నూనె కలిపేస్తుంటారు. పదే పదే మరిగించిన నూనెను వాడితే క్యాన్సర్ వస్తుంది.

❖ బరువు తక్కువ వున్న పిల్లలకు ఉడకపెట్టిన వేరుశనగ గుళ్లు పెట్టాలి. చిరుతిళ్లు తగ్గించాలి. పిల్లలకు టీ కాఫీలు అలవాటు చేయకూడదు. పెరుగులో చక్కెర వేసి ఇవ్వొచ్చు. టమోటా జ్యూస్ ఇవ్వొచ్చు. పాలు, అరటిపండు కలిపి మిల్క్ షేక్ ఇవ్వొచ్చు. అలాగే వెరైటీ ఫుడ్ చేసి పెట్టాలి. మంచినీళ్లు కూడా శరీరానికి చాలా అవసరం. కొందరు పిల్లలు నీళ్లు పెద్దగా తాగరు. వాళ్లకు కనిపెట్టుకుని నీళ్లు తాగిస్తుండాలి. నీటి పరిశుభ్రత చాలా అవసరం.

❖ పండ్ల రసాల కంటే పండ్లు తినడం మంచిది. పాలల్లో రాగి మాల్ట్,బెల్లం కలిపి ఇవ్వొచ్చు.

❖ డ్రై ఫ్రూట్స్ నానబెట్టి తినడం వల్ల ఫ్రీ మోషన్ అవుతుంది.

❖ భోజనం తర్వాత రెండు ఖర్జూరాలు తీసుకొంటే రక్తం పడుతుంది.

❖ వేరుశనగ, జీడిపప్పులో లభించే పోషకాలు ఒక్కటే. ఖరీదైన జీడిపప్పు కొని తినలేకపోయినా వేరుశనగపప్పు తిన్నా చాలు.

❖ మొలకలొస్తే పోషక విలువల రెట్టింపు అవుతాయి. అదే వేయిస్తే తగ్గిపోతాయి.

❖ భోజనంలో మజ్జిగ తప్పనిసరిగా



వుండాలి.

❖ బయట అమ్మే పండ్ల రసాల్లో కలిపే ఐస్ మంచిది కాదు. ఒక్కోసారి శవాలను భద్రపరిచేందుకు తయారు చేసిన ఐస్‌ను ఇలా ఫ్రూట్ జ్యూస్ బళ్ల వాళ్లకు అమ్ముతుంటారు. పైగా ఈ ఐస్‌ను తయారుచేసేందుకు ఉపయోగించే నీళ్లు సురక్షితమైనవి కావు.

❖ కూల్‌డ్రింకులు టాయ్‌లెట్ క్లీనర్‌గా ఉపయోగపడతాయి. అంటే క్రిములను చంపే గుణం వాటికి వుంది. అటువంటి క్రిమిసంహారక ద్రవాన్ని మనం తాగవలసిన అవసరం లేదు. కొబ్బరిబొండాం తాగడం మంచిది.

❖ అన్న ప్రాసన చేసిన తర్వాత నుంచి పిల్లలకు గుడ్డు పెట్టొచ్చు. అయితే మొదట కోడిగుడ్డు పచ్చసొన పెట్టొచ్చు. తెలుపు ఎలర్జీ కలిగిస్తుంది.

❖ విరేచనాలైనప్పుడు మజ్జిగ తాగాలి. పేగులకు బలాన్నిస్తుంది.

❖ ఉప్పు ఎక్కువ వాడితే సమస్యలొస్తాయి. నీటిని శరీరంలో నిల్వ వుంచే గుణం తగ్గుతుంది.

❖ రోటి చట్నీలు తినొచ్చు. నిల్వ పచ్చళ్లు ఎక్కువ ఉప్పు వుంటుంది. కాబట్టి నిల్వ పచ్చళ్ల మోతాదు తగ్గించాలి.

❖ పండ్లు, కూరగాయలు విరివిగా తీసుకోవాలి. కూర ఎక్కువగా తీసుకోవాలి.

❖ నడక వల్ల శరీరానికి తల నుంచి పాదం వరకు వ్యాయామం వుంటుంది.

❖ మనం తీసుకునే ఆహారంలో గుగ్గిళ్లు, వేరుశనగ, బొప్పాయి, ఆకుకూరలు... వంటి అన్ని రకాల పదార్థాలు వుండాలి.

❖ కేకులు, పిజాబర్గర్లు వదిలించుకోవాలి. అలాగే పిల్లలకు క్రీమ్ బిస్కట్లు పెట్టకూడదు.

❖ 16-18 సంవత్సరాల మధ్య వయసు ఆడపిల్లలు పాలు తీసుకోరు. కాఫీ టీ తాగి కాలేజీలకు వెళ్లిపోతుంటారు. పాలు, పాల ఉత్పత్తులు, పళ్ల రసాలు ఇవ్వొచ్చు. పెసరట్టు, సేమ్యా ఉప్మా, ఇవ్వడం మంచిది. జంక్ ఫుడ్ తీసుకున్న గంట తర్వాత నీళ్లు తాగాలనిపిస్తుంది. పదే పదే నీళ్లు తాగడం వల్ల ఆకలి మందగిస్తుంది.

❖ గర్భవతులు బొప్పాయి తింటే అబార్షన్ అవుతుందనుకుంటారు. కానీ అదేం వుండదు. కాకపోతే బొప్పాయి గింజలకు కొద్దిగా ఆ లక్షణం వుంది. వీరు మసాలాలు తగ్గించాలి. బీపీ లేకపోతే ఉడికించిన గుడ్లు ఇవ్వొచ్చు. కమలా పండు మంచిది. దానిమ్మ క్రమంగా ఇస్తే పుట్టబోయే బిడ్డకు గుండె ఆరోగ్యంగా వుంటుంది. కొబ్బరి నీరు, సపోటా మంచిది. కూరలు పులుసులు తినేకంటే ఇగురు తీసుకోవడం మంచిది. దీని వల్ల కూర ఎక్కువగా తీసుకుంటాం. డెలివరీ అయ్యేవరకు చక్కెర బదులుగా బెల్లం తీసుకోవడం మంచిది.

❖ గోరువెచ్చని నీటిలో తేనె కలుపుకొని తాగితే ఏ సమస్యా వుండదు. లివర్ బాగా పనిచేస్తుంది. చర్మం మెరుస్తుంది. అదే నిమ్మరసం, తేనె కలిపి తీసుకుంటే బరువు తగ్గుతారు.

❖ ఎముకల బలానికి పాలు తీసుకోవాలి. సూర్యరశ్మి తగలాలి. నడక అవసరం. కాల్షియం ఫుడ్ తీసుకోవాలి.

❄

భారత జ్ఞాన విజ్ఞాన సమితి, జన విజ్ఞానవేదిక మే 24-27 వరకు హైదరాబాద్‌లోని ఆంధ్ర మహిళాసభలో నిర్వహించిన సమతా విజ్ఞానోత్సవాల్లో 'ఆహారం-ఆరోగ్యం' మీద ఇచ్చిన అమూల్యమైన సూచనలు

వీరి వీరి గుమ్మడి పండు
వీరి పేరేమి?

ఈ ఫొటో ఓ ప్రముఖ నటుడిది ఎవరో తెలియాలంటే
21వ పేజీ చూడండి

తెర

ప్రజా వైద్యుడిగా, ప్రజా ప్రతినిధిగా, ప్రగతిశీల భావుకుడుగా పలువిధాల జన సన్నిహితుడైన డా. యలమంచలి రాధాకృష్ణమూర్తి (వై.ఆర్.కె) వ్యాసాలూ, ఉపన్యాసాలూ కూడా జిజ్ఞాసులకు సుపరిచితమైనవే. సుతిమెత్తగా వుంటూనే సునిశితంగా నడిచే ఆయన శైలి సామాజిక, సైద్ధాంతిక కోణాలను తెలియజేసేదే కాక సమాచార సంపన్నమైంది కూడా. ఎంతటి పని వత్తిడిలోనైనా చేపట్టిన అంశానికి సంబంధించి వీలైనంత విషయ సేకరణ చేశాకే ఆయన మాట్లాడతారు. దాన్ని క్రమబద్ధంగా రూపొందించుకుంటారు. ఇటీవలే మా వంటి మిత్రులు వత్తిడి చేసిన మీదట దాన్ని క్రమపద్ధతిలో పుస్తక రూపంగా వెలువరిస్తున్నారు. ఆయన రాజ్యసభ నుంచి పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా గతంలో 'పథం-దృక్పథం' పేరిట ఒక వ్యాస సంకలనం విడుదలైంది. ఇప్పుడు మరింత విస్తృత సంకలనంగా 'ఆలోచన' వెలువరించారు. 'మార్క్సిస్టు' సంపాదకుడు, మిత్రుడు ఎస్. వెంకట్రావ్ ఇందుకు విశేషంగా కృషి చేశారు.



సమాచార ఖజానా

మేధకు నజరానా

సమకాలీన రాజకీయ సామాజిక విశ్లేషణగా పేర్కొనబడిన ఈ పుస్తకం నాలుగు వందల పేజీలుంది. ఇందులో మొత్తం పది భాగాలున్నాయి. విషయాన్ని బట్టి స్పష్టమైన విభజనతో ఈ భాగాలు నడిచాయి."డాక్టరు గారు ఏ సమస్యను చర్చనీయాంశం చేసినా దాన్ని వర్గ సమాజం పునాదుల మీదకుతెచ్చి లెక్కలు తీశారు. నిజాలు చూపారు.విషయాల్ని పైపైన తడమడానికే పరిమితం కాలేదు. 'దాచేస్తే దాగని సత్యాలు' బయట పెట్టారు. ప్రభుత్వ నిజస్వభావాన్ని వెలికి తీశారు" అని ప్రముఖ కవి జ్వాలాముఖి తన ' ముందుమాట' లో రాసిన అభినందన అక్షర సత్యమని చదివిన తర్వాత ఎవరైనా అంగీకరిస్తారు.

ప్రజా వైద్యుడిగా చిరకాలం ప్రజాభిమానం చూరగొన్న వ్యక్తిగనక సహజంగానే ఆరోగ్యరంగం ఇందులో మొదటి భాగమైంది..'సంక్షోభంలో ప్రజారోగ్యం' వైద్యసేవల్లో పురోగతి ఎక్కడ?' 'అధిక'లాభాల కోసం అడ్డదారులు తొక్కుతున్న మందుల పరిశ్రమ తీరుతెన్నులు' 'సంపన్న వర్గాల వ్యాధుల పైనే పరిశోధనలు' వగైరా వ్యాసాల శీర్షికలు చూస్తేనే అవి ఎలాంటివో తెలిసి పోతుంది..అందులోనూ దాదాపు ఆరవై ఏళ్లపాటు వైద్య సేవలో మునిగితేలిన వ్యక్తిగా. ఆ సాధికారతతోనే ఆయన వైద్యసేవల్లో అనైతిక పద్ధతులను కూడా విమర్శించడం చూస్తాం. కార్పొరేట్ వైద్యశాలల ఘరానా భాగోతాలు, ప్రభుత్వ ప్రచారార్భాటాలు ప్రజారోగ్యాన్ని విస్మరిస్తున్న తీరు, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల తీరుతెన్నులు వంటి విషయాలన్ని ఆయన పరామర్శించారు. మహిళల పట్ల పుట్టుక ముందునుంచే వివక్ష విలయతాండవం చేస్తున్న పరిస్థితిని వివరంగా చర్చించారు. 2004లో జూనియర్ డాక్టర్ల సమ్మె సందర్భంగా రాసిన వ్యాసంలో ఆయనే సూచించినట్టు ప్రభుత్వ మైండ్ సెట్ మారితే తప్ప ఇవన్నీ చక్కబడవు. వాస్తవానికి అప్పట్లో తెలుగు దేశం అధికారంలో వున్నా ఇప్పుడు కాంగ్రెస్ వున్నా వైద్య ఆరోగ్య విధానాల దిశలో పెద్ద మార్పు లేదనేది తెలిసిన విషయమే. ఈ మైండ్ సెట్ మారాలనే ఆయన సోదాహరణంగా చెప్పారు.

రెండవ భాగం- రాజకీయ రంగానికి సంబంధించింది. ఇందులో జాతీయ అంతర్జాతీయ రంగాలకు సంబంధించి తెరమీదకు వచ్చిన అనేక సమస్యల పూర్వాపరాలు తెలుసుకోగలుగుతాము. 'నేటి సామ్రాజ్యవాదం' అన్న తొలి వ్యాసంలో సామ్రాజ్యవాదం పుట్టుక పెరుగుదల ప్రస్తుత స్థితి వగైరాలను సమగ్రంగా విశ్లేషించారు. ప్రచ్ఛన్న యుద్ధం అంటే ఏమిటి, సోవియట్ విచ్ఛిన్నానంతరం అమెరికా ఏకపక్ష పెత్తనం ఫలితాలేమిటి, ఇప్పుడు వాణిజ్య రాజకీయరంగాలలో ఇది ఏ విధంగా ప్రతిబింబిస్తున్నది తదితర అంశాలు ఇందులో చూడగలుగుతాము. తర్వాత చైనా ఆర్థికాభివృద్ధిని తెలిపే వ్యాసం. అందులోనే భారత చైనాల మధ్య అభివృద్ధిలో అంతరాలకు గల తేడాల పరిశీలన సైద్ధాంతికంగా చైనా వైఖరి వగైరాలను వివరిస్తారు. 1983లో మార్క్స్ శతజయంతి సందర్భంగా చేసిన ప్రసంగ వ్యాసం 'చిరంజీవి మార్క్స్'. ఒక వర్గ పోరాట సిద్ధాంతంగా దాని విశిష్టతను అప్పటికి అంతర్జాతీయంగా పొడసూపిన యూరో కమ్యూనిజం వంటి పెడధోరణులనూ వివరిస్తుంది. తర్వాత కాలంలో ప్రపంచంలో అనేక మార్పులు చేర్పులు జరిగినప్పటికీ ఈ వ్యాసం విలువ తగ్గదు. అలాగే తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట చరిత్ర, సాధించిన విజయాలు చేసిన త్యాగాలు రాజకీయ పాఠాలపై వ్యాసం కూడా సమకాలీన చర్చలో చాలా ప్రధానమైంది. తర్వాతి రెండు వ్యాసాలూ అణుఒప్పందానికి సంబంధించి ప్రభుత్వ వాదనల డొల్లతనాన్ని వెల్లడించేవే. ఈ భాగంలో చివరది వామపక్ష ఐక్యతకు అవకాశాలు అవాంతరాల పరిశీలన. ఇందులో గత యాభై ఏళ్ల ఎన్నికల ఫలితాల వివరాలనూ, విధానపరమైన విశేషాలను జాతీయ అంతర్జాతీయ ప్రభావాలనూ కూడా వీలైన మేరకు చర్చించారు. ఆర్థిక రంగం కూడా దీనికి కొనసాగింపే అనుకోవచ్చు. ఈ భాగంలోని 25 పేజీలలోనూ మూడు వ్యాసాలు కాంకన్, హాంకాంగ్‌లలో జరిగిన అంతర్జాతీయ వాణిజ్య చర్చల ప్రహసనాలను ఎండగట్టేవిగా వున్నాయి. 'పేటెంటు హక్కులపై పేచీలు' వ్యాసం వాటివల్ల మన దేశ ప్రయోజనాలకు ఎలా భంగం కలిగేదీ చెబుతుంది. 'వృద్ధిరేటుకు అభివృద్ధికి అంతరం' అన్న మొదటి వ్యాసం ఇప్పుడు అదేపనిగా సాగుతున్న ప్రచారాల పూర్వరంగంలో అనేక మంచి వాదనలు, వివరాలు అందిస్తుంది.

తర్వాతి రెండు భాగాలు- ప్రజాస్వామ్యం, న్యాయవ్యవస్థ. దీర్ఘకాలం పాటు పౌరహక్కుల ఉద్యమంతో సంబంధం కలిగిన డాక్టర్‌గారు వాటిపై ఏ మాత్రం దాడి జరిగినా తీవ్రంగా వ్యతిరేకిస్తారు. 'స్వేచ్ఛాసమాజపు చీకటి కోణం' అన్న మొదటి వ్యాసంలో ఆయన గ్వాంటనామా బే లో అక్రమంగా కొనసాగిస్తున్న

చిత్రహింసా శిబిరాలలో అమెరికా అమానుషాల వివరాలను పేర్కొని ఇదే దాని నాగరికత అని తేల్చిచెప్పారు (తర్వాత కాలంలో అంతకంటే దారుణమైన అబూ గరీబ్ చిత్రహింసలు కూడా చూశాం). ఇక ఆ పైన 'విద్యారంగ సంక్షోభం' అన్న వ్యాసం అనేక కమీషన్ల నివేదికల తర్వాత కూడా ఆ రంగంలో మన దుస్థితిని కళ్లకు కట్టారు. వైద్యరంగంలో లాగే ఇక్కడా వాణిజ్యధోరణుల ప్రాబల్యం పెరగడంలోని ప్రమాదాన్ని ఎత్తిచూపించారు. ప్రమాదంలో ప్రజాస్వామ్యం అన్న తదుపరి వ్యాసంలో ఒకవైపున నిరంకుశ చట్టాలూ, మరో వైపున మతతత్వ ఫాసిస్టు పోకడలు విపత్కరంగా విస్తరిస్తున్న తీరును క్లుప్తంగానూ స్పష్టంగానూ చెప్పారు. న్యాయవ్యవస్థపై రాసిన వ్యాసాలలో ప్రజావుద్యమాల స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వస్తున్న కోర్టు తీర్పులను నిస్సంకోచంగా ఎండగట్టారు. అది కూడా విమర్శకు అతీతమైంది కాదని తేల్చిచెప్పారు.

తదుపరిగా వచ్చే నాలుగు భాగాలూ – సంస్కృతి, గ్రంథ సమీక్షలు, అనువాదాలు ముందుమాటలూ అభిరుచి గల వారికి అపురూప కానుకలే. 'సాహిత్యం-కళలు-మార్క్సిజం' అనే వ్యాసం ఒక సైద్ధాంతిక చారిత్రిక క్రమంలో అభ్యుదయ సాహిత్య పరిణామాన్ని ఎరుకపరుస్తుంది. 'వస్తువు'-'రూపం', 'సాహిత్యం- సమాజం' వంటి ప్రధానమైన అంశాలను పరిశీలిస్తుంది. ఇంత చిన్న వ్యాసంలో ఇన్ని అంశాలను ఇమడ్చడం సాహిత్య సాంస్కృతిక రంగాలలో డాక్టర్ గారి ప్రగాఢమైన అవగాహనను ప్రతిబింబిస్తుంది. 'ప్రపంచీకరణ- సంస్కృతి' అనే తదుపరి వ్యాసం ఇప్పటి సాంస్కృతిక వాతావరణాన్ని అక్షరాలా కళ్లముందుంచుతుంది. 'తెలంగాణా పోరాట సారస్వత వారసత్వం' అనే వ్యాసం కూడా చాలా కీలకమైంది. ఇవే గాక మరిన్ని మంచి వ్యాసాలున్నాయి. సమీక్షలలో భగవద్గీతపై వచ్చిన 'యోధుడు-సారథి', అమర్త్యసేన్ 'తర్కం భారతీయతత్వం', ఇర్షాద్ మాంజీ 'నేటి ఇస్లాం, జోసెఫ్ స్టిగ్లిజ్ 'శ్రుతి తప్పిన ప్రపంచీకరణ' పుస్తకాల సమీక్షా వీక్షణాలున్నాయి. మరుగుపడిన మార్క్సిస్టు మేధావి కీశే.కె.బి.కృష్ణ 'హిందూ భౌతిక వాదం పరిశీలన' మరో విలక్షణ రచన. అనువాద విభాగంలో ప్రపంచంలో వామపక్షాల విజయాలపై హీరేన్ ముఖర్జీ, ఆంటోనియా గ్రాంసీపై నంబూద్రిపాద్, భారతీయ ఫాసిజంపై ప్రభాత్ పట్నాయక్, ఐజాజ్ అహ్మద్, అమర్త్యసేన్‌ల వ్యాసాల అనువాదాలున్నాయి. ఇవన్నీ విషయ ప్రాధాన్యత, ప్రాసంగికత గలిగినవే. తర్వాత ఆయన అయిదు పుస్తకాలకు రాసిన ముందుమాటలు వస్తాయి. వాటిలోనూ రచయితలకు ప్రోత్సాహక వాక్యాలు చెబుతూనే చేపట్టిన అంశాన్ని సున్నితంగా విశ్లేషిస్తారు. ఆఖరుగా ప్రపంచ ప్రసిద్ధ శాస్త్రజ్ఞులు చార్లెస్ డార్విన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌ల జీవితమూ వారి పరిశోధనల సులభపరిచయం వుంది.

ఇంతటి విషయ వైవిధ్యం, సమాచార సంపన్నత గల ఉద్గ్రంథాలు తెలుగులో ఎన్నో వుండవు. అదికూడా మార్క్సిస్టు దృక్పథంతో. సెమినార్లు -సదస్సుల వంటివాటిలో పాల్గొనేవారు, క్లాసులు చెప్పేవారు, రచనలు చేసే వారు ఒక్క ముక్కలో బుద్ధిజీవులందరూ తప్పక దగ్గరుంచుకోదగిన ప్రియతమ నేస్తం వంటిది ఈ పుస్తకం.

ఆలోచన

సమకాలీన రాజకీయ సామాజిక విశ్లేషణ

డా॥ వై. రాధాకృష్ణమూర్తి

వెల:100/-, పేజీలు 399.

ప్రతులకు:

ప్రజాశక్తి బుక్‌హౌస్,

విశాలాంధ్ర బుక్‌హౌస్.

❋

3వ పేజీ తరువాయి...

ముందుకు దూసుకుపోతోంది. అమెరికా పంపిన అనేక వ్యోమనౌకలు గ్రహోపరితలానికి సంబంధించిన ఫోటోలనూ, విలువైన సమాచారాన్నీ పంపాయి. 1996లో అమెరికా పంపిన పాత్‌ఫైండర్ నౌక 1997 సెప్టెంబర్ 4న అంగారకుని ఉపరితలంపై దిగింది. దాని నుండి నేలమీదకు వెళ్లిన 'సోజర్నర్' అనే చిన్న రోబోటిక్ వాహనం ఉపరితలంపై ప్రయాణించి మట్టి నమూనాలు సేకరించి, పరిశోధించి సమాచారాన్ని భూమికి పంపింది. పాత్‌ఫైండర్ తరువాత అంగారకుని మీద దిగడానికి జరిగిన ప్రయోగాలన్నీ విఫలమైనాయి. అందువల్లనే ఇప్పుడు 'ఫోనిక్స్' ప్రయోగంపట్ల శాస్త్రవేత్తలు అనేక ఆశలు పెట్టుకుని ఉన్నారు.

ఫోనిక్స్ ప్రయోగంలో శాస్త్రవేత్తలకు ఆసక్తి కలిగించే మరో ముఖ్యమైన అంశం కూడా ఉంది. మొట్టమొదటి సారిగా అంగారకునిమీద నీళ్ల అన్వేషణకోసం ఈ నౌక వెళుతోంది. 2002లో అమెరికా పంపిన 'మార్స్ ఒడిస్సే ఆర్బిటర్' నౌక అంగారకుని చుట్టూ తిరుగుతూ ఉత్తరాది ఆర్కిటిక్ మైదానాల్లో భూమి పొరల కింద విస్తారమైన జలరాశి ఉందని తెలిపింది. అయితే ఆ జలరాశి గడ్డకట్టిన మంచురూపంలో ఉంది. నేలలో మనిషి చేతులకు అందే లోతులోనే మంచు ఉందని కూడా అది తెలిపింది. దాంతో ఆ మంచును వెలికి తీసి పరిశోధించడానికి ఫోనిక్స్ లాండర్‌ను పంపారు.

మూడు కాళ్ల ఫోనిక్స్ లాండర్ 18 అడుగుల పొడవు, 5 అడుగుల వెడల్పు ఉంది. దాని ప్లాట్‌ఫామ్‌పైన 7.7 అడుగుల మర చేయి ఉంది. ఈ నౌకకు అమర్చబడి ఉన్న మరచేయి భూమిలోకి ప్రవేశించి మంచునూ, నేలమీద మట్టినీ తీసి నౌకపైన ప్లాట్‌ఫామ్‌లోని పరికరాలకు అందిస్తుంది. ఈ పరికరాలు మంచు, మట్టి యొక్క స్వభావాన్ని పరిశోధిస్తాయి. ఈ నమూనాల్లో గతంలోగాని, ఇప్పుడుగాని ప్రాథమిక జీవరాశులేవైనా ఉన్నాయా అన్న విషయాన్ని కూడా అవి శోధిస్తాయి. అంగారకునిపై ఒకప్పుడు ప్రాథమిక జీవరాశులు ఏర్పడ్డాయని తరువాతి కాలంలో అవి అంతరించిపోయాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. కొందరు శాస్త్రవేత్తలైతే ఇప్పటికీ దాని మంచులో జీవులున్నాయని చెబుతున్నారు. అలాగే మంచురూపంలో ఉన్న ఈ జలరాశి రానున్న కాలంలో అక్కడకు వెళ్లే మానవులకు ఎంతవరకు ఉపయోగపడగలదో కూడా పరిశోధనల్లో తేలుతుంది. అక్కడ జలరాశి ఉన్నట్లూ, అది మానవోపయోగంగా ఉన్నట్లూ, అక్కడి ఉపరితలం మానవులు దిగడానికి అనువుగా ఉన్నట్లూ ఫోనిక్స్ పరిశోధనల్లో తేలితే ఇక అంగారకునిపైకి మానవుని ప్రయాణానికి మార్గం సుగమమైనట్లే. అందువల్లనే ఈ ప్రయోగానికి శాస్త్రవేత్తలు అంత ప్రాధాన్యత నిచ్చారు.

మట్టి, మంచు నమూనాలపై పరీక్షలు చేయడంతో బాటు ఫోనిక్స్‌కు అమర్చి ఉన్న అత్యంత ఆధునిక కెమెరాలు అంగారకుని ఉత్తర ధృవానికి సంబంధించిన ఫోటోలను భూమికి పంపుతాయి. ఫోనిక్స్ మొత్తం మూడు మాసాల పాటు అంగారకుని మీద ప్రయోగాలు చేస్తుంది. ఆ తరువాత కూడా అది అక్కడే ఉంటుంది గాని అప్పటికి అంగారక శీతాకాలం వచ్చేస్తుంది. అత్యంత శీతలమైన ఆ వాతావరణంలో పనిచేయడానికి కావలసిన శక్తి దానిలో అయిపోతుంది. ఈ మూడు మాసాల కాలంలోనే బహుశా అది గ్రహం మీద నీరు ఉన్నదీ లేనిదీ చెప్పేస్తుంది.

అంగారక గ్రహంమీద ఫోనిక్స్ దిగడం అత్యంత క్లిష్టమైన విన్యాసాలద్వారా జరిగింది. గ్రహం మీదకు ఫోనిక్స్ అత్యంత వేగంతో దిగింది. రానురాను దాని వేగం పెరిగిపోయింది. ఈ వేగాన్ని నియంత్రించడానికి ఒక దశలో సూపర్‌సోనిక్ పారాచూట్ విచ్చుకుంది. దాంతో నౌక వేగం గంటకు 135 మీటర్లకు తగ్గిపోయింది. అప్పుడు ఫోనిక్స్ లాండర్ పారాచూట్ నుండి విడిపోయింది. ఇంతలో లాండర్‌లోని రాకెట్ ఇంజన్లు పనిచేయడం ప్రారంభించి దాని వేగాన్ని మరింత తగ్గించాయి. ఈలోగా లాండర్ మూడు కాళ్లు తెరుచుకుని నెమ్మదిగా నిర్దేశించిన చోట కాళ్లపై దిగింది.

ఇప్పటివరకు వ్యోమనౌక జయప్రదమైనట్లే. కాని ఇకముందు ఈ నౌకలోని పరికరాలు జరిపే పరిశోధనలు కీలకం కానున్నాయి. నౌకపైన అమర్చిన రోబోటిక్ చేయి మట్టిని తవ్వి నేల స్వభావాన్ని, ఆ నేలలోని నీటి స్వభావం, పరిణామం, మొదలైన అంశాలను పరిశోధిస్తుంది. ఒక వేళ అక్కడ నీరున్నట్లు ఫోనిక్స్ కనుక్కుంటే బహుశా భూమి తరువాత నీరు కనిపించిన గ్రహం ఒకటి మానవునికి లభ్యమైనట్లే. అదే జరిగితే మానవుని తదుపరి మజిలీ అంగారక గ్రహమే. ❋

డల్‌నైఫ్

మూలం : బరీ మై హార్ట్ ఎట్ ఊండెడ్ నీ (డీ బ్రౌన్)

తెలుగు సేత: ముక్తవరం పార్థసారథి

జరిగినకథ:

ఫోర్ట్ రాబిన్సన్‌లో వైట్ హ్యాట్ కలిసి వుండాలనుకున్నాడు లిటిల్ వుల్ఫ్. కాని షెయెనీలంతా ఇండియన్ టెరిటరీకి వెళ్లక తప్పదని తెలిసి తన వాళ్లతో వుండటమే శ్రేయస్కరమనుకున్నాడు. అంతే, ఇండియన్ టెరిటరీలో పరిస్థితులెలా ఉన్నాయో ఎవరికీ తెలియదు. షెయెనీలు, త్రీస్టార్స్ క్రూక్‌తో సమావేశం జరిపారు. "మొదట అక్కడికి వెళ్లి చూడండి. నచ్చకపోతే తిరిగి వద్దురు గాని" అన్నాడు క్రూక్.

అమెరికన్ డేగ

(55వ భాగం)

అది సుదీర్ఘ ప్రయాణం. తమకు సుపరిచితులైన వేట మైదానాలలో ఇప్పుడు వాళ్ళు బందీలుగా నడిచారు. అయితే, ఆ ప్రాంతమంతా మారిపోయింది. రైల్వే లైన్లు, కంచెలు, బిల్డింగులు ఆ అరణ్యాలు రూపు రేఖల్నే మార్చేశాయి. అక్కడక్కడా దున్నలూ, జింకలూ కనిపించాయి. ఇండియన్ల ఆసక్తిని గమనించిన టాల్ వైట్ మాన్, కొందరికి రైఫిలిచ్చి వేటాడుకోమన్నాడు. "మూన్ వెన్ ది పోనీస్ షెడ్" సీజన్‌లో ఫోర్ట్ రాబిన్సన్ నుండి 972 మంది షెయెనీలు బయల్దేరారు. వంద రోజుల ప్రయాణం తర్వాత 937 మంది మాత్రమే, 1877 ఆగస్టు 5 నాడు షెయెనీ - అరపాహో రిజర్వేషన్ ఫోర్ట్ రెనో చేరుకోగలిగారు. దారిలో కొందరు వృద్ధులు మరణించారు. కొందరు యువకులు తప్పించుకుని వుత్తర దిశగా పారిపోయారు. ఫోర్ట్ రెనో వద్ద త్రీ ఫింగర్స్ మెకెంజీ తన అతిథులకు స్వాగతం పలికాడు. వాళ్ళ గుర్రాలూ, ఆయుధాలూ తీసుకుని (గుర్రాలను చంపలేదు) అందరికీ వ్యవసాయ సంబంధమైన పనులు పురమాయించాడు. అక్కడ ఈ ఇండియన్లందరికీ ఏజెంట్ జాన్ డిమైల్స్. ఒకటి రెండు రోజుల తర్వాత, దక్షిణ షెయెనీలు తమ బంధువైన వుత్తర షెయెనీలను, విందుకు ఆహ్వానించారు. అక్కడ మొదటి సారిగా తమ జీవితాల్లో వచ్చిన మార్పు వాళ్లకర్థమైంది. పేరుకు విందే గాని, పల్చటి సూప్ తప్ప తినటానికేమీ లేదు. తమ సాంప్రదాయక వంటకాలు లేకపోవటం లిటిల్‌వుల్ఫ్, డల్‌నైఫ్‌లకు కోపం తెప్పించింది. కడుపు నిండా తినటానికి లేనప్పుడు ఈ సంబంధాలెందుకు? మాంసం లేదు. తాగటానికి స్వచ్ఛమైన నీరు లేదు. అది వేసవి కాలం కావటంతో దోమలూ, దుమ్ము కూడా వాళ్ళ చికాకును మరింత పెంచాయి. రిజర్వేషనంతా తిరిగి చూస్తానని ఏజెంట్‌ను వెంటరమ్మన్నాడు లిటిల్ వుల్ఫ్. పరిస్థితులు సంతృప్తికరంగా లేవు. నచ్చకపోతే వెనక్కు రావచ్చునని త్రీస్టార్స్ క్రూక్ చెప్పిన విషయం గుర్తుకు వచ్చింది. బ్లాక్ హిల్స్‌కు తిరిగి వెళ్ళటం వీలు పడదన్నాడు ఏజెంట్. భోజనానికి లోటు రానివ్వనని, టెక్సాస్ నుండి ఒక పశువుల మందను కూడా తెప్పించాడు. అయితే, టెక్సాస్ దున్నల సంతతి వేరు. వాటి మాంసం, తోలు లాగ మహాగట్టిది. ఉడకపెట్టినా వుడకదు. నమలటానికి వీలుపడదు. కనీసం 'సూప్' చేసుకోవచ్చులే' అని సరి పెట్టుకున్నారు. వుత్తర షెయెనీలు, అయినా, వేసవి కాలం వరకు అందరికీ రోగాలు పట్టుకున్నాయి. ఎముకలలో నొప్పి, చలి జ్వరాలతో ఒకరి తర్వాత ఒకరు మరణించారు.

లిటిల్ వుల్ఫ్, డల్‌నైఫ్‌లు ఏజెంట్‌కు ఫిర్యాదు చేశారు.

ఫోర్ట్ రెనో నుండి లెఫ్టినెంట్ టాలన్ వచ్చి వుత్తర షెయెనీల పరిస్థితిని సమీక్షించాడు. వీళ్ళ మాంసం తినలేక పోతున్నారు. ఆకలి తీరటం లేదు. మంచి క్వాలిటీ 'బీఫ్' సప్లై చేస్తే తప్ప బతకరు.

డాక్టరు వచ్చి రోగులను పరీక్షించారు. క్యాంపులో మలేరియా, ప్రబలింది. కాని ఆయన వద్ద క్వినైను బిళ్లలు లేవు. పై అధికారులు, మందులు, పంపటం ఎప్పుడో మానేశారు.

టాల్ వైట్‌మాన్ తెగనాయకులతో సంప్రదింపులు జరిపాడు. "జనరల్ క్రూక్ మాటలు నమ్మి వచ్చాం. కాని ఈ ప్రదేశం మాకు కొత్త. మీరు ఆహారం సప్లై చెయ్యరు. మమ్మల్ని వేటాడుకోనివ్వరు" అన్నాడు డల్ నైఫ్.

పరిస్థితి ఇంత తీవ్రంగా వున్నప్పుడు, డల్‌నైఫ్ ప్రాధేయపడటం ఇతర నాయకులను రుచించలేదు. వైట్‌హాగ్‌కు తమ తరఫున మాట్లాడమన్నారు.

"మేం ఈ ఏజెన్సీకి వచ్చినప్పటి నుండీ మాకు మొక్క జొన్నలు, బ్రెడ్, బియ్యం, తేనె, బీన్స్, ఈస్ట్ పౌడర్, సబ్బులు ఎవరూ సప్లై చెయ్యలేదు. చక్కర, కాఫీ కూడా ఒకటి రెండు రోజులకన్నా రావు. 'బీఫ్' లేదు. బ్రెడ్డు కాల్చుకుందామంటే పిండి కూడా లేదు. తాజా మాంసం సరఫరా చేస్తామని పశువుల్ని తోలుకొచ్చారు. కాని అవి అస్తిపంజరాల్లా వున్నాయి" అన్నాడు వైల్డ్ హాగ్. చివరికి అందరూ కలసి, "మమ్మల్ని వేటాడుకోనివ్వండి. మా ఆహారం మేమే సంపాదించుకుంటాం" అని టాల్ వైట్‌మాన్‌ను డిమాండ్ చేశారు.

కాని, "ఏజెంట్ మాత్రమే వేటకు అనుమతివ్వగలడు" అని అతని అసహాయత వ్యక్తం చేశాడు లాటన్. పరిస్థితి త్రీవత దృష్ట్యా, త్రీ ఫింగర్స్ మెకంజీకి వాళ్ళ కోరిక స్వయంగా తెలియజేస్తానని వాగ్దానం చేశాడు.

ఒకప్పుడు, షెయెనీ తెగను తుడిచిపెట్టటమే లక్ష్యంగా పెట్టుకున్న మెకంజీ కూడా వాళ్ళ దీనావస్థను చూసి జాలిపడ్డాడు. ఇప్పుడు వాళ్ళనెవరూ చంపక్కర్లేదు. ఆకలితో చస్తున్నారు. "రిజర్వేషన్‌లో వున్న ఇండియన్ల సమస్యలు

తీర్చే బాధ్యత ప్రభుత్వానిదే. ఆహారం, మందుల్లేక వాళ్ళ జనాభా, సగానికి తగ్గింది" అంటూ జనరల్ షెరిడాన్‌కు రిపోర్టు పంపాడు త్రీ ఫింగర్స్. "ఆకలితో ఎవరైనా ఇండియన్ల క్యాంపు నుండి పారిపోతే, వాళ్లను వేటాడి వెనక్కు తీసుకురానవసరం లేదు. మనం వాళ్ళకు తిండి పెట్టలేకపోతున్నాం" అంటూ రహస్యంగా, ఫోర్ట్ రెనోకు కమాండర్‌గా వున్న మేజర్ జాన్.కె. మిజ్నర్‌కు ఆదేశాలు కూడా జారీ చేశాడు.

అయినా, శీతాకాలం ప్రవేశించి, మంచు కురిసి, కదలికలు కష్టతరంగా మారిందాకా ఏజెంట్ మైల్స్ తన అధీనంలో వున్న ఇండియన్లకు (ఉత్తర షెయెనీలకు) వేటాడటానికి అనుమతివ్వలేదు. అప్పుడు కూడా, దక్షిణ షెయెనీలను వాళ్ళ ఆచూకీ ఎప్పటికప్పుడు తెలియజేయటానికి గూఢచారులుగా నియమించాడు.

అప్పటికి, చలి తీవ్రత ఎంత పెరిగిందంటే, వేటాడటం అసాధ్యమైంది (ఈ క్రమంలో, అమెరికన్లకు, వాళ్లకు ఆహారం సప్లై చేసే బాధ్యత కూడా తీరింది). అప్పటికే సెట్లర్ల చేతుల్లో వధింపబడ్డ వందల, వేల దున్నల ఎముకలు వాళ్లకు మైదానాల్లో గుట్టలుగా కనిపించాయి. కలుగుల్లో దాగిన ఒకటీ, అరా కయోటీ (చిన్న సైజు నక్క)లు తప్ప మరే జంతువూ దొరకలేదు. వాటి తర్వాత, కుక్కలను కూడా తిన్నారు. రేషన్‌గా ఇచ్చిన బీఫ్ ఏ మూలకూ సరిపోలేదు. గుర్రాలను కూడా చంపాలనే అనుకున్నారు గాని నాయకులు వారించారు. దూరంగా పారిపోయే అవకాశమే వస్తే వీటి అవసరం వుంటుంది గదా!

ఇండియన్లకు సరిపడా ఆహారం అందించాలని త్రీ ఫింగర్స్, టాల్‌వైట్ మాన్ ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా వాషింగ్టన్ నుండి స్పందనలేదు. చివరికి తను ప్రశ్నలతోనే విసిగిపోయిన సెక్రటరీ ఆఫ్ ది ఇంటీరియర్, కార్ల్ షర్జ్ "ఇలాంటి చిన్న విషయాలు "ఇండియన్ ఆఫీస్" చూసుకుంటుంది. 'ఆహారం గురించి వుత్తరాలు రాసి సమయం వృధా చెయ్యొద్దు. అంటూ కటువుగా సందేశం పంపాడు. నిజానికి, ఇండియన్ ఆఫీస్" అతని ఆధ్వర్యంలోనే పని చేస్తుంది. "ఉత్తర షెయెనీలలో అశాంతికి కారణం వాళ్ల నాయకులే. ఆహార కొరత వున్న మాట నిజమే గాని పొదుపు పాటించి దాన్ని అధిగమించవచ్చు. ఈ సంవత్సరానికి అదనపు బడ్జెట్ కేటాయించటం వీలు పడదు" అంటూ ఒక ప్రకటన కూడా చేశాడు (చర్చల కోసం వాషింగ్టన్ వెళ్ళిన ఇండియన్లు అతడి అజ్ఞానానికి ఆశ్చర్యపడ్డారు. ఇండియన్ వ్యవహారాల గురించి సమాచారమే తెలియదతడికి. షెయెనీలు అతడికి పెట్టిన పేరు "మహ-హ ఇచ్-చాన్" -పెద్దకళ్ళు, "అంత పెద్ద కళ్ళున్న మనిషి ఏమీ చూడలేక పోవటం ఒక వింతే" అనుకున్నారు).

వేసవితో పాటు దోమల బెడద కూడా పెరిగింది. మళ్ళీ రోగాలు ప్రబలి మరణాల సంఖ్య పెరిగింది. పిల్లలకు 'ఆటలమ్మ' వచ్చింది. 'మూన్ ఆఫ్ ది రెడ్ చెర్రీస్" సీజన్‌లో రోజు కిద్దరు ముగ్గుర్ని కూడా సమాధి చెయ్యవలసి వచ్చింది. మైల్స్‌తో ఏ విషయమూ తేల్చుకోవాలనుకున్నాడు. లిటిల్ వూల్ఫ్ తనకూ, డల్‌నైఫ్ కూ వయసు మీద పడింది. యాభై దాటాయి. ఇంకా ఎక్కువరోజులు జీవిస్తామని ఆశలేదు. తమ యువకులనైనా రక్షించుకోవాలి. లేదా ఈ భూమి మీద తమ తెగ అంతరిస్తుంది.

సమావేశానికి మైల్స్ అంగీకరించాడు. "ఇక్కడికి వచ్చిన రోజు నుండీ మారో ఎవరో ఒకరు చావని రోజు లేదు. మేమిక్కడ వుండలేం. మా జన్మభూమి బ్లాక్‌హిల్స్. అక్కడికి తిరిగి వెళ్ళిపోతాం. మీరు అనుమతించలేక పోతే, మమ్మల్ని వాషింగ్టన్ వెళ్ళి గ్రేట్ ఫాదర్‌కు మా కష్టాలు చెప్పుకోనివ్వండి. లేదా మీరే రాసి పర్మిషన్ తెప్పించుకోండి" అంటూ తన వాదన వినిపించాడు లిటిల్ వూల్ఫ్.

'మీ డిమాండ్ లేవీ నా పరిధిలోకి రావు. మరో సంవత్సరం మీరిక్కడే వుండక తప్పదు. ఆ తర్వాత చూద్దాం" అన్నాడు ఏజెంట్.

"మేమిక్కడే వుండటం అసాధ్యం. మరో ఏడాది అంటున్నారు. అప్పటికి మాలో ఎవరూ మిగలరు" అన్నాడు లిటిల్ వూల్ఫ్ కోపంగా.

మేమేం వుత్తర దిశగా కదిలిపోతాం. ఏం చేసుకుంటారో చేసుకోండి" అని ఒకరూ, "ఇక్కడ వుండటం కన్నా యుద్ధం చేసి చావటం మేలు. కనీసం మందు తరాల వాళ్ళు మమ్మల్ని జ్ఞాపకం చేసుకుంటారు" అని ఒకరూ వుద్రేకంగా అరిచారు.

ఆగస్టు నెలలో తుది నిర్ణయం తీసుకోవటానికి ఇండియన్లు సమావేశం నిర్వహించారు. స్టాండింగ్ ఎక్క, టర్కీ లెగ్ మొదలైన వాళ్ల రిజర్వేషన్ జీవితాన్నే ఇష్టపడగా, లిటిల్ వూల్ఫ్, డల్‌నైఫ్, నెల్డ్‌హాగ్, లెఫ్ట్ హాండ్‌లు అవకాశం దొరికినప్పుడు పారిపోవాలన్నారు. పట్టు బడితే సైనికులు చంపుతారు. కానీ ఈ బానిస బతుకెన్నాళ్ళు? వెళ్ళి పోదలచుకున్న

ఒకప్పుడు వాళ్ళ దగ్గర వేలాది గుర్రాలుండేవి. ఇతర తెగలవాళ్ళు కూడా షెయెనీల అశ్వ సంపదను చూసి అసూయపడ్డారు. వాళ్ళ శరీర సౌష్టవం యురోపియన్లు కూడా ఆకర్షించింది. 'బ్యూటిఫుల్ పీపుల్" అన్నాడు. కాని త్వరలో ఈ తెగ అంతరిచబోతున్నది. ఇరవయేళ్ల వూచకోత తర్వాత అమెరికన్ దున్నలలాగే వాళ్ళూ కనుమరుగవుతారు.

ఈ స్వేచ్ఛా ప్రియులు మూడు రోజులు విరామం లేకుండా ప్రయాణించారు. గుర్రాలు అలసిపోతాయని కూడా ఆలోచించలేదు. సెప్టెంబర్ 14 నాడు ఫోర్ట్ రెనోకు 150 మైళ్ళు వుత్తరాన సిమారాన్ దాటారు.

వాళ్ళందరూ ఒక జట్టుగా ఏర్పడి, తన గుర్రాలను దూరంగా కట్టేసుకున్నారు. ప్రతి రోజూ దక్షిణషెయెనీలతో 'వస్తు మార్పిడి'లో తన నగలు, దుస్తులిచ్చి గుర్రాలను సమకూర్చుకున్నారు. అయితే, ఏజెంట్‌ను మోసం చెయ్యదలచుకోలేదు వాళ్ళు. "డ్రైయింగ్ గ్రాస్ మూన్" సీజన్ ప్రవేశించిన తర్వాత, లిటిల్ వూల్ఫ్, మైల్స్‌తో" ఏజెన్సీలో రక్తపాతం జరగటం నా కిష్టం లేదు. మేం కొంత దూరం వెళ్ళిన తర్వాత సైనికులను పంపించండి. అక్కడే మైదానాల్లో యుద్ధం చేస్తాం" అంటూ ధైర్యంగా తన నిర్ణయం ప్రకటించాడు.

అయినా వీళ్ళు నిజంగా వెళ్ళిపోగలరని నమ్మలేదు మైల్స్. ఏజెన్సీ సరిహద్దులు దాటిన మరుక్షణమే తుపాకులు పేలతాయి. ఎందుకింత మూర్ఖంగా ప్రవర్తిస్తారీ ఇండియన్లు, మరొక్కసారి వాళ్లకు నచ్చచెప్పే ప్రయత్నంలో ఎడ్మండ్ గెలియర్ (ఇతడి తండ్రి యూరోపియన్, తల్లి ఇండియన్)ను లిటిల్ వూల్ఫ్ క్యాంపుకు పంపాడు.

"బతకాలని లేదా! ప్రయత్నం విరమించుకొమ్మన్నాడు" గెరియర్

"బతకాలని వుంది గనకే వెళ్ళిపోతున్నాను. మేం చేసిన నేరమేమిటి? మా ప్రాంతానికి మేం తిరిగి వెళ్లటం తప్పా?" అని ప్రశ్నించాడు లిటిల్ వూల్ఫ్.

సెప్టెంబర్ తొమ్మిది నాటి రాత్రి తమ వాళ్ళందర్నీ ప్రయాణానికి సిద్ధంగా వుండమని హెచ్చరించారు. లిటిల్ వూల్ఫ్ డల్‌నైఫ్. ఆ తెల్లవారు జామున, గుడారాలను వదిలి, 297 మంది పురుషులు, స్త్రీలు, పిల్లలు సాండ్ మిల్స్ దాటి వుత్తర దిశగా కదిలారు. అందులో యుద్ధం చెయ్యగలిగిన వాళ్ళు వంద మంది కూడా లేరు. అందరూ మానధనులే. చిరునవ్వుతో మృత్యువును ఆహ్వానించటానికి సిద్ధంగా వున్నారు. అందరికీ తగినన్ని గుర్రాలు కూడా లేవు. వంతుల ప్రకారం కొందరు కాలినడకన, కొందరు గుర్రాల మీద ముందుకుదిలారు.

ఒకప్పుడు వాళ్ళ దగ్గర వేలాది గుర్రాలుండేవి. ఇతర తెగలవాళ్ళు కూడా షెయెనీల అశ్వ సంపదను చూసి ఆసూయపడ్డారు. వాళ్ళ శరీర సౌష్టవం యురోపియన్లు కూడా ఆకర్షించింది. 'బ్యూటిఫుల్ పీపుల్" అన్నాడు. కాని త్వరలో ఈ తెగ అంతరిచబోతున్నది. ఇరవయేళ్ల వూచకోత తర్వాత అమెరికన్ దున్నలలాగే వాళ్ళూ కనుమరుగవుతారు.

ఈ స్వేచ్ఛా ప్రియులు మూడు రోజులు విరామం లేకుండా ప్రయాణించారు. గుర్రాలు అలసిపోతాయని కూడా ఆలోచించలేదు. సెప్టెంబర్ 14 నాడు ఫోర్ట్ రెనోకు 150 మైళ్ళు వుత్తరాన సిమారాన్ దాటారు. అది నాలుగు లోయల కూడలి. ఆత్మరక్షణకు అనుకూలంగా వుంది. సెడార్ వృక్షాలు ప్రకృతి కవచంలా పెరిగిన చోటది.

కాని సైనికులు వాళ్లను వెంటాడుతూనే వున్నారు. దాడికి ముందు, ఒక అరాపాహో గైడ్‌ను మంతనాలకు పంపారు. షెయెనీలందరూ తిరిగి రిజర్వేషన్‌కు రావాలన్నదే సందేశం.

ఇంకా వుంది....

ఇరవై అడుగుల ఎత్తులో స్పృహ కోల్పోయా

చందు



రకరకాల ఫుడ్ తింటూ ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు అప్పుడప్పుడు ఒళ్ళు వస్తూ ఉంటుంది. ఒళ్ళు తగ్గించడానికి వాటర్ డైట్‌లో ఉన్నాను. డైట్ సమయంలో షుగర్ లెవెల్స్ తక్కువుంటాయి. షాట్ రెడీ అన్నారు. మోటార్ బైక్‌పై ఫస్ట్ జంప్ చేశా. నాలుగైదు అడుగులు పైకి లేచింది. సంతృప్తి అనిపించక 'వన్ మోర్' అన్నాను. ఎక్సలేటర్ ఫుల్ స్పీడ్ ఇచ్చి సెకెండ్ జంప్ తీసుకున్నాను. బైక్ గాల్లోకి 20 అడుగులు లేచింది. అంత వరకే నాకు తెలుసు. షుగర్ లెవెల్స్ పడిపోయాయి. స్పృహ తప్పి కింద పడ్డాను. ఆసుపత్రికి తీసుకెళ్ళున్నారు. ఇంతలో స్పృహ వచ్చింది. హమ్మయ్య... బతికే వున్నా అనుకున్నా. కాళ్లూ, చేతులు కదిలించి చూశా. ఫర్వాలేదు బాగానే పని చేస్తున్నాయని పించింది.

నా ఎడ్వంచర్స్ అండ్ ఎక్స్ట్రా కరిక్యులమ్ యాక్టివిటీస్ విషయానికొస్తే... సైకిల్, మోటార్ సైకిల్ రేసుల్లో పాల్గొన్నాను. పదహారేళ్ళ వయసులో లైసెన్స్ లేకపోయినా ప్రత్యేక అనుమతితో మోటార్ సైకిల్ రేసులో పాల్గొని కప్పు గెల్చుకున్నా. సినిమాల్లోకి వచ్చాక ప్రొడ్యూసర్స్ అమ్మ దగ్గరికొచ్చి 'అబ్బాయిపై బోలెడంత ఇన్వెస్ట్ చేశాం. ఇలాంటి రిస్కులు పెట్టుకోవద్దని మీరైనా చెప్పండి' అని అడిగారు. ఈక్రమంలో పదహారేళ్ళ వయసులోనే రేసింగ్‌లో కప్ గెలవడం...రిటైర్ అయిపోవడం... జరిగిపోయాయి. ఉడుకు రక్తం అంటారు కదా! దాన్ని నమ్ముతాను. ఇంకొకరిని హింసించకుండా, తప్పు చేయకుండా లైఫ్‌లో అన్నీ ఎంజాయ్ చేయాలి. అలాగే వయసుతో పాటు మన ప్రవర్తన, అలవాట్లు మారాలి. రెండు సంఘటనలు జీవితంలో మర్చిపోలేను. అమ్మ దర్శకత్వంలో 'రెండు కుటుంబాల కథ'లో మోటార్ బైక్ జంప్స్ చేశాను. ఇప్పటిలా ఆనాడు రోప్స్ సహాయంతో చేసే సదుపాయం లేదు. పడితే పళ్ళు రాలడమే. నేను ఫుడ్ లవర్‌ని. బాగా తింటాను. రకరకాల ఫుడ్ తింటూ ఎంజాయ్ చేస్తాను. అందుకే నాకు అప్పుడప్పుడు ఒళ్ళు వస్తూ ఉంటుంది. ఒళ్ళు తగ్గించడానికి వాటర్ డైట్‌లో ఉన్నాను. డైట్ సమయంలో షుగర్ లెవెల్స్ తక్కువుంటాయి. షాట్ రెడీ అన్నారు. మోటార్ బైక్‌పై ఫస్ట్ జంప్ చేశా. నాలుగైదు అడుగులు పైకి లేచింది. సంతృప్తి అనిపించక 'వన్ మోర్' అన్నాను. ఎక్సలేటర్ ఫుల్ స్పీడ్ ఇచ్చి సెకెండ్ జంప్ తీసుకున్నాను. బైక్ గాల్లోకి 20 అడుగులు లేచింది. అంత వరకే నాకు తెలుసు. షుగర్ లెవెల్స్ పడిపోయాయి. స్పృహ తప్పి కింద పడ్డాను. ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు. ఇంతలో స్పృహ వచ్చింది. హమ్మయ్య... బతికే వున్నా అనుకున్నా. కాళ్ళూ, చేతులు కదిలించి చూశా. ఫర్వాలేదు బాగానే పని చేస్తున్నాయనిపించింది.

అమ్మేమో టెన్షన్ ఫీలవుతోంది. కంగారుగా అటూఇటూ తిరుగుతోంది. బీపీ వచ్చి అమ్మకు ఏమవుతుందోనన్న టెన్షన్ నాది. నన్ను భయం భయంగా చూస్తోంది. నేనేమో మాట్లాడలేని పరిస్థితి. బాగున్నానని ధైర్యం చెప్పడానికి కన్ను కొట్టా. 'ఇడియట్ ఇలా చేశావేంటి? ఏమైపోయిందేమోనని ఎంత భయపడ్డానో తెలుసా....' అంటూ ఏడ్చేసింది. అప్పట్నుంచి రిస్కీ ఫైట్స్ జోలికి పోలేదు.

సిగ్గు పడ్డ వేళ...

రెండో సంఘటన ఏమంటే... ఓ సినిమాలో శ్యామలా గౌరి హీరోయిన్. ఓ టబ్‌లో మా ఇద్దరిపై టాప్ (చెడ్డీలతో) సీన్ తీస్తున్నారు. రొమాంటిక్ సన్నివేశం. అమ్మ దర్శకురాలు. తల్లి ముందు ఇలాంటి సన్నివేశంలో నటించడం ఏ కొడుక్కైనా కష్టమే కదా! సిగ్గు పడుతున్నాను. అమ్మ నా సంగతి గ్రహించి 'లొకేషన్ చూడడానికి వెళ్తున్నాను. ఈలోగా షాట్ తీసేయండి' అని కెమెరామేన్‌తో చెప్పి వెళ్ళిపోయింది. 'హమ్మయ్య తప్పించుకున్నాం. సీన్ దుమ్ము లేపొచ్చు' అనుకుంటూ ఆనందపడిపోయా. 'అమ్మ వెళ్ళిపోయింది కదా... ఇక ఆడుకో' అని కెమెరామేన్ అన్నాడు. సీన్ పూర్తయింది. సాయంత్రం అమ్మ, నేను కారులో వెళ్తున్నాం. 'సీన్ బాగా చేశావా?' అని అడిగింది. బాగా చేశానన్నా. 'ఎందుకు సిగ్గు పడ్డావ్?' అంది. 'సిగ్గు కాదు... మదర్ కదా...' అని నసుగుతున్నా. 'ఒక్కటి గుర్తు పెట్టుకో. నేను ఇంట్లో మాత్రమే నీకు అమ్మ. ఇక్కడ డైరెక్టర్‌ని. ఇక్కడగాని నువ్వు తప్పు చేసి ఫెయిల్ అయితే... నేనూ, నువ్వు ఫెయిల్ అవుతాం. ఇద్దరికీ చెడ్డ పేరొస్తుంది. కాబట్టి నేను ఏది చెబితే అది నువ్వు చేయడానికి మెంటల్‌గా ప్రిపేర్ కావాలి. ఇలా ఇంకోసారి జరగకుండా చూసుకో. అందరి ముందూ చెబితే బాగుండదు కాబట్టి ఒక్కడివేవున్నావని, ఇప్పుడు చెబుతున్నా' అంది. అమ్మ ఇచ్చిన సలహా పాటిస్తూ నటుడిగా సెటిలయ్యా.

'నువ్వింకా గుడ్డు లోంచి రాని పిల్లాడివి'

రాత్రి డిన్నర్‌కి వెళ్ళొచ్చి నిద్రపోయే సరికి లేటైంది. మార్నింగ్ లేచే సరికి పొద్దు పోయింది. విద్యాసాగర్ దర్శకత్వంలో 'రాకాసి లోయ' చిత్రంలో హీరోగా నటిస్తున్నాను. సినిమా ముహూర్తపు ఫంక్షన్ ఎనిమిది గంటలైతే లేటుగా బయలుదేరా. ముహూర్తానికి వెళ్ళిన అమ్మ తిరిగొస్తూ ఎదురొచ్చింది. ఏమీ మాట్లాడకుండా ముహూర్తానికి వెళ్ళి కొబ్బరికాయ కొట్టి తిరిగొచ్చాను. 'మహా నటుడు శివాజీ గణేశన్‌ని డైరెక్ట్ చేశాను. ఎనిమిదింటికి షాట్ అంటే 7.55కి రెడీగా ఉండేవారు. నువ్వింకా గుడ్డు లోంచి రాని పిల్లాడివి. నువ్వు ముహూర్తానికి లేటుగా వచ్చావంటే అంతకంటే అవమానం నాకు మరోటి ఉండదు. ఇంకెప్పుడూ నీ ముహూర్తాలకు అటెండ్ కాను' అంది. ఈ సంఘటనతో నా లైఫ్‌లో సాధ్యమైనంత వరకూ షూటింగ్‌కి లేటుగా వెళ్ళలేదు.

మరిన్ని కబుర్లు... వచ్చేవారం....

దావా వేసే అవకాశం వుందా?

మా అమ్మాయికి 1995లో వివాహం చేసి పంపాము. నాకు ఒక కొడుకు, ఒక కూతురు. కట్న కానుకలు బాగానే ఇచ్చాను. కాని అల్లుడు అవేమీ మిగుల్చుకోలేదు. నేను ఎంత ఇచ్చినా అన్నీ అయిపోతున్నాయి. నేను ఇక ఇవ్వదలచుకోలేదు. నా ఆస్తి అంతా నా సంపాదనే. మా తండ్రి గారి సంపాదన ఏమీ లేదు. నా తదనంతరం నా కొడుకు మీద ఏమైనా దావా వేసే అవకాశం ఉంటుందా తెలుపగలరు.

ఓ అభాగ్యుడు, కైకలూరు.

మీరు సంపాదించిన ఆస్తిలో ఇవ్వడం ఇవ్వక పోవడమనేది మీ ఇష్టాయిష్టాల మీద ఆధారపడి ఉంటుంది. మీరు ఇంత ఇచ్చినా నిలుపుకోలేని వాడికి ఇచ్చినా లాభం లేదు. మీ సొంత సంపాదనే అంటున్నారు కావున మీరు వీలునామా రాస్తే దీని ప్రకారం నడుచుకోవలసి వుంటుంది. మీ తదనంతరం వీలునామా రాయకుంటే మాత్రం కూతురికి కూడా కుమారుడితో పాటు సమాన హక్కు వుంటుంది. అన్నీ తెలిసిన మీరు వీలునామా రాస్తే భవిష్యత్తులో ఏ గొడవలుండవు. మీ తండ్రి గారి ఆస్తి అయి వుంటే మాత్రం ఆమెకు వాటా ఉంటుంది. మీ స్వార్జితమయితే మీ ఇష్ట ప్రకారం జరుగుతుంది.

ఒకరిని వదిలి ఒకరం వుండలేకపోతున్నాం

నా దొక సమస్య. నాకు మా క్లాస్‌మేట్ ఒకరితో స్నేహం ఏర్పడి అది ప్రేమగా మారింది. బిఎలో మొదటి సంవత్సరం నుండి ఇప్పటి వరకు స్నేహంగానే సాగింది. కాని ఫైనల్ ఇయర్‌లో విడిపోతాంకదా అని తెలిశాక మా స్నేహం ప్రేమని అర్థం అయ్యింది. నేను గాని, తను గాని, ఒకర్ని వదిలి ఒకరం ఉండలేని పరిస్థితి. ఈ సెలవుల్లో ఇంటికి వెళ్ళినా చూడకుండా ఉండలేక పోతున్నాము. మేం మా విషయం ఇంట్లో చెప్తే కులాలు వేరని ఒప్పుకోక పోవచ్చుననే భయం ఉంది. మేము ఇరువురం మేజర్లమే కావున వివాహం చేసుకుంటే మాకు మా వాళ్ళ నుండి గాని, అత్తగారివైపు పెద్దల నుండి గాని ఇబ్బందులు ఎదురవుతాయేమో భయంగా ఉంది. సలహా ఇవ్వగలరు.

ఓ సోదరి, నందిగామ.

ముందుగా మీరు మీ చదువు, కెరీర్ మీద శ్రద్ధ పెట్టడం మంచిది. మీ కాళ్ల మీద మీరు, ఆ అబ్బాయి కాళ్ళ మీద ఆ అబ్బాయి నిలబడే ధైర్యం ఉంటే వివాహం చేసుకోవచ్చు. కాని మీది ప్రేమా లేక ఆకర్షణా అనేది బేరీజు వేసుకోండి. పెద్దల మనుసులు ఒప్పించి వివాహం చేసుకుంటేనే రెండు కుటుంబాలు సంతోషంగా ఉంటాయి. వాళ్లని నొప్పించి ఇబ్బంది పెట్టడం అంత మంచిది కాదు. మరోసారి ఆలోచించుకోండి.

ఇరువురూ మేజర్లయితే తమకిష్టం వచ్చినట్లు బతికే స్వేచ్ఛ, ప్రవర్తించే స్వేచ్ఛ ఉంటుంది. ఏ పెళ్లి చేసుకున్నా ప్రశ్నించే అధికారం తల్లిదండ్రులకు కూడా వుండదు. వారి నుండి రక్షణ కావాలంటే పోలీసు వారిని కలవండి. వారు ఒకవేళ రక్షణ కల్పించనట్లయితే హ్యూమన్ రైట్స్ కమిషన్ వారిని సంప్రదిస్తే రక్షణ కల్పిస్తారు.



జి. ఎల్. నరసింహారావు
హైకోర్టు న్యాయవాది, 9848994240

ముదురు





డ్రమ్ కావాలా!





చేద్దామా

హలో... చిన్నారులూ... ఏంటి కొద్దిగా డల్‌గా కనిపిస్తున్నారు! ఓ...సెలవులు త్వరత్వరగా అయిపోతున్నాయనా! ఫర్వాలేదులే. ఈ పదిరోజులూ బాగా ఎంజాయ్ చేసేయండి. మరి ఈ వారం మీకోసం డ్రమ్ తీసుకొచ్చాం. దాన్ని ఎలా చేయాలో చెప్పకుందామా!

ఏమేం కావాలంటే...

ఖాళీ డబ్బా...ఒక బూర, కొన్ని రంగులు, రెండు చిన్నపాటి కొమ్మలు.

ఎలా చేయాలంటే...

ముందు డబ్బాకు మంచి రంగులు వేయండి. బూర తీసుకొని ఊది పగలకొట్టండి. పగిలిన బూరలోంచి చదరంగా వున్న ముక్క కత్తిరించి తీసుకోండి. ఇప్పడు డబ్బా మూత తీసేయండి. అక్కడ బూర ముక్క వుంచి బిగుతుగా లాగి దారంతో కట్టండి. అంతే డ్రమ్ రెడీ. చిన్న చిన్న కొమ్మలను తీసుకొని డ్రమ్ మీద కొట్టండి. (మెల్లగా సుమా. మరీ గట్టిగా కొడితే బూర పగిలిపోతుంది.) ఈ విషయం మీ నేస్తాలకు కూడా చెప్పండే. వచ్చే వారం మరో వస్తువుతో మీ ముందుకొస్తాం. అందాకా సెలవ్ సీమటపాకాయలూ!

- సాహిల్

కవల చేపలు ఏవబ్బా?





ఎవరి చేతిలో బూర లేదోచ్!

బాలనేస్తం

త్త బొమ్మ గీసేద్దాం



ఆరు తేడాలు గుర్తించండి చూద్దాం



చిన్నారి చిత్రకారులు





ఎం. అవినాష్, 10వ తరగతి, ఎస్.ఎస్.యు.పి. స్కూల్,
కంచారం, రాజం, శ్రీకాకుళం.

ఎస్.కె. షరీఫ్,
6వ తరగతి,
ఠాగూర్
విద్యాలయం,
వైరా,
ఖమ్మం.

ఎన్. నవీన్,
6వ తరగతి,
జడ్.పి.ఎస్.ఎస్
బట్టుపల్లి.

యాజీవ్

'ఆకాశపు అలలపైన తేలివచ్చు మాటలు... కనిపించక వినిపించే కమ్మనైన పాటలు...ఎప్పటికప్పుడు ఎరుకపరిచే వార్తలు... దాని ప్రత్యేకత. ఎచటికైనా తీసుకెళ్లే వెసులుబాటు దాని సొంతం. ఇంతకీ ఆ సాధనం ఏంటబ్బా...?!' అంటే ఎవరైనా చెప్పేస్తారు 'రేడియో' అని. అంతటి అద్భుతమైన రేడియో సృష్టికి ఎందరో ఎంతగానో కృషి చేశారు. మరి ఆ వివరాలేంటో...వారి కృషి ఏంటో...రేడియో ఎన్ని కొత్త రూపాలను సంతరించుకుందో ఈ వారం తెలుసుకుందామా!

భలె భలె రేడియో బంగారు రేడియో

వినండి వినండి ఉల్లాసంగా... ఉత్సాహంగా అంటూ ఒక ఎఫ్‌ఎమ్ స్టేషన్ ఆహ్వానిస్తుంటే... ఇది చాలా హాట్ గురూ.... అంటూ మరో స్టేషన్ స్టేట్‌మెంట్ ఇస్తుంది. ఇప్పుడైతే ఇలా ప్రకటన చేసి మరీ వినిపించుకోవడం ఉంది కానీ కొద్ది సంవత్సరాల క్రితం రేడియో అంటే అందరూ పిలవకుండానే పెట్టుకుని వినేవాళ్లు. వార్తలు, నాటికలు, గల్పికలు, బాలానందం, పాటలు... ఒకటేమిటి-రైతుల నుండి పిల్లల వరకూ అందరికీ ఏదో ఒకటి వినడానికి లభించేది. అటువంటి రేడియో ఉన్నట్టుండి మూగబోయింది. వొట్టి శ్రవణమే ఎందుకు ఎంచక్కా దృశ్యాలు కూడా చూడొచ్చు అనే అవకాశం కల్పించిన టెలివిజన్, రేడియో శ్రోతల్ని లాగేసుకుంది బలవంతంగా. ఆకాశవాణి-వార్తలు చదువుతున్నది... అంటూ దేశ తాజా పరిస్థితిని వివరిస్తుంటే చెవులు రిక్కించుకుని వినేవాళ్లు కాస్తా... 'బ్రేకులతో నిండిన' "సెన్సేషనల్" న్యూస్‌ని, బ్రేకింగ్ న్యూస్‌ని బ్రేకుల్లేకుండా చూసేస్తున్నారు. పది గంటల తరువాత పాత సినిమా పాటలు గాలిలో తేలుతూ మనసుకు సేదతీర్చే రాత్రులు పోయి కొత్త పోకడలతో చెత్తపాటలు 'చూసే' రోజులు (రోజంతా!) వచ్చేశాయి. క్రమక్రమంగా ఇంట్లో ఒక ప్రముఖ స్థానం సంపాదించుకున్న 'రేడియో రిసీవర్ సెట్టు', 'ట్రాన్సిస్టర్' లు అదృశ్యమైపోయాయి. కొద్దిమంది రేడియోజీవులు అక్కడక్కడా వాటిని సజీవంగా ఉంచే ప్రయత్నాలు చేస్తూ ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 'రేడియో' అని పిలుచుకునే రేడియో తరంగాలను స్వీకరించే రిసీవర్ సెట్ (ఆ తరువాత ట్రాన్సిస్టర్ల వాడకంతో ఆ సెట్లు ట్రాన్సిస్టర్లుగా పిలవబడ్డాయి) శాస్త్రీయ అద్భుతాలలో ఒక గొప్ప ఆవిష్కరణ. ఇప్పుడైతే అప్పటికప్పుడు జరిగే సంఘటనలన్నీ క్షణాలలో మన ముందుంటున్నాయి కానీ ఇరవయ్యో శతాబ్ది తొలిరోజుల్లో పక్క గదిలోని శబ్దాలు వినడం కూడా కష్టమయ్యేది. కష్టమే కాదు అసలు అటువంటి ఊహకూడా ఉండేది కాదేమో. కానీ అది జరిగింది. జరిగి, సమాచార క్షేత్రంలో ప్రపంచ రూపాన్నే మార్చేసింది.

రేడియో ప్రసారాలు ఆరంభించిన 1920 నుండి దాదాపు నాలుగైదు దశాబ్దాల పాటు ప్రతి ఇంటికీ అవి చేరిపోయి ఇంటిల్లపాదినీ రంజింప చేయసాగాయి. మన దేశంలో అయితే స్వతంత్రంతో పాటే ప్రారంభమై, టీవీ వచ్చే వరకూ రేడియో కార్యక్రమాలు ప్రజాదరణ పొందుతూనే ఉన్నాయి.

రేడియోని ఆవిష్కరించింది ఎవరు?

ఈ ప్రశ్నకు ఠక్కున 'మార్కొనీ' అన్న



సమాధానం చెప్పేస్తారు గానీ వాస్తవానికి చాలా మంది 'రేడియో' నిర్మాణంలో రాళ్లేస్తారు. విద్యుత్, అయస్కాంతం మధ్య సంబంధం ఉందన్న డొమెనికో రోమాగ్నోసీ ఆ విషయాన్ని చెప్పే ప్రయత్నం చేసినా ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. ఇది 1802లో సంఘటన. దాదాపు రెండు దశాబ్దాల తరువాత 1920లో హాన్స్ క్రిస్టియన్ ఓర్‌స్టెడ్ విద్యుత్ ప్రవహించే తీగె అయస్కాంతంలో మార్పు తెస్తుందని నిరూపించాడు.

1891లో నికోలా టెస్లా దూర ప్రాంతాలకు వైర్‌లెస్ సంకేతాలను ప్రసారం చేయడంలో విజయం సాధించాడు. చాలా మంది ఇప్పటికీ రేడియో రూపకర్తగా నికోలానే భావిస్తారు. 1943లో అమెరికా ఉన్నత న్యాయస్థానం నికోలాకు సంబంధించిన పేటెంట్‌ను గుర్తించింది. దాని ఫలితంగా రేడియో ఆవిష్కర్త నికోలా అనే నమ్మాల్సి వస్తుంది.

1895లో అలెగ్జాండర్ పొపొవ్ అనే శాస్త్రవేత్త లోహపు తీగెలను డాబాపై నిలబెడితే విద్యుదయస్కాంత తరంగాలను ఇంకా ఎక్కువ దూరం గుర్తించడానికి వీలౌతుందని కనుగొన్నాడు. దీన్ని మనం ఏరియల్ అంటున్నాం. పొపొవ్ ప్రయోగం జరిపిన మే 7, 1895ని రష్యాలో రేడియో దినోత్సవంగా పరిగణిస్తారు. తన ఆవిష్కరణను పొపొవ్ పేటెంట్ చేయించలేదు. అయినా రష్యన్లు అతనినే రేడియో ఆవిష్కర్తగా పరిగణిస్తారు.

ఒకే 'స్టేషను' కాకుండా అనేక స్టేషన్లు సిగ్నళ్లు పంపేందుకు వీలు కల్పించే ఆంప్లిట్యూడ్ మాడ్యులేటెడ్ (ఎఎం) రేడియో సాధ్యమైంది. అప్పటి వరకూ మొత్తం బ్యాండ్ విడ్త్‌ని ఒకే ట్రాన్స్‌మీటర్ వాడుకునేది. ఈ వెసులుబాటు కల్పించింది రెజినాల్డ్ ఫెసెన్‌డెన్, లీ డిఫారెస్ట్. ఇది 1906లో జరిగింది. వీళ్ళు, మార్కోనీ కాక ఇంకా చాలా మంది వైర్‌లెస్ టెక్నాలజీలో ప్రయోగాలు జరిపి ఏదో రకంగా రేడియో సార్థకతకు దోహదపడ్డారు.

మానవ మనుగడను మార్చిన మార్కోనీ

1894వ సంవత్సరంలో ఒక సెలవు రోజున గుగ్లీమా మార్కోనీ అనే కుర్రవాడు ఒక పత్రికలో హెర్ట్‌జ్ చేసిన విద్యుదయస్కాంత తరంగాలపై ప్రయోగాల గురించి చదివాడు. వైర్‌లెస్ టెలిగ్రఫీ వ్యవస్థ అతని మస్తిష్కంలో మెదిలింది. తన ఇంటి పైఅంతస్తులోనే ఒక ప్రయోగశాలను ఏర్పాటు చేసుకున్నాడు. నిరంతరం రకరకాల ప్రయోగాలు చేస్తూనే ఉన్నాడు. ఒకరోజు అర్థరాత్రి తల్లిని నిద్రలేపి ఒక వింత చూపిస్తానని పైకి తీసుకువెళ్ళాడు. ఒక చోట మోర్స్‌కీ నీ, దానికి పది పన్నెండు అడుగుల దూరంలో ఒక విద్యుత్ గంటను అమర్చాడు. మోర్స్ కీని అదిమిపడితే గంట మోగేది! గంటకీ, మోర్స్‌కీకి మధ్య ఎటువంటి వైర్లు లేవు! వైర్‌లెస్ విధానం ద్వారా తొలి సంకేతాన్ని ప్రసారం చేసిన ఈ ప్రయోగం మానవాళికి శుభపరిణామం. అదే వైర్‌లెస్ సిగ్నల్ రేడియోగా, టెలివిజన్‌గా, రాడార్‌గా మార్పు చెందింది. మానవాళి మనుగడను మరుపురాని మలుపు తిప్పిన వాడిగా ఆ 20 ఏళ్ల మార్కోనీ నిలిచిపోయాడు.

లండన్‌లో మార్కోనీ తన వైర్‌లెస్ పరికరాన్ని పేటెంట్ చేయించాడు. మార్కోనీ పరికరంతో సంకేతాలను ఎనిమిది మైళ్ల దాకా పంపడానికి వీలయ్యేది. 1897 మేలో తొలి వైర్‌లెస్ టెలిగ్రాఫ్ స్టేషన్ కార్డిఫ్ అనే ప్రదేశంలో ఏర్పాటు చేయబడింది. అక్కడి నుండి సంకేతాలను నీళ్లమీదుగా పంపించే ప్రయత్నాలు చేసి విజయం సాధించాడు మార్కోనీ.

క్రమక్రమంగా సంకేతాలను ఎక్కువ దూరం ప్రసారం చేయగలిగాడు. కొన్నాళ్లకు ఇంగ్లీష్ ఛానెల్ మీదుగా వైర్‌లెస్ సౌకర్యం ఏర్పడింది. కొన్ని పదుల మైళ్ల వరకైతే ఈ వ్యవస్థ బాగానే ఉంది కానీ, కొన్ని వేలమైళ్ళు ప్రసారం చేయడానికి వీలౌతుందా అనేది ప్రశ్న. ప్రశ్నకి సమాధానం తెలుసుకోవడానికి ప్రయోగమే మార్గం. ఆ మార్గాన్ని అవలంభించి, మార్కోనీ సఫలమయ్యాడు.

'కానీ ప్రజలు నమ్మలేదు' అనడం కంటే 'నమ్మడానికి ఇష్టపడలేదు' అనడం సబబు. విమర్శలు వెల్లువెత్తుతున్నా మార్కోనీ పరికరం మాత్రం విజయదుందుభి మోగిస్తూనే ఉంది. ప్రజా జీవనంలో దీని ఉపయోగాన్ని చాటే సంఘటనలు చాలానే జరిగాయి. 1912 ఏప్రిల్‌లో టైటానిక్ ఓడ సముద్రంమధ్యలో మునిగిపోతుండగా అక్కడి ఆపరేటర్ వైర్‌లెస్ ద్వారా అందించిన సందేశాలే దాదాపు 700 మందిని రక్షించగలిగాయి.

కొనసాగిన మార్కోనీ పరిశోధనలవల్ల 300 మైళ్ల దూరం వరకూ సంభాషణల్ని ప్రసారం చేయగలిగాడు. ఆ తరువాత కొద్ది నెలలకే ప్రపంచంలోని తొలి ప్రసారకేంద్రం పిట్స్‌బర్గ్‌లో

పాటల పెట్టె

సినిమా పాటలు ప్రజాదరణ పొందడానికి ముఖ్య కారణం రేడియోనే. టేప్ రికార్డర్లు, రికార్డ్ ప్లేయర్లు ఎన్నున్నా, రేడియోలో సినిమా పాటలు వినడం ఒక అనుభూతి. కోరిన వారి పేర్లతో పాటు పాటల రచయిత, గాయనీ గాయకులు, సంగీత దర్శకుడు, చిత్రం వంటి వివరాలు కూడా ఇవ్వడం రేడియోలో సాధ్యమైంది. ఈ నాటి ఎఫ్ఎమ్‌లలో ఇవేవీ ఉండవనుకోండి. వీటిలో అన్ని పాటలూ 'సూపర్‌హిట్' పాటలే అని ఆర్‌జె (రేడియో జాకీ)లు అంటారు. అది వేరే విషయం. ఎఫ్ఎమ్‌లలో లేనిది 'పాత' రేడియోలో మరొకటుంది. పాత పాటలు. అసలు ఈ నాటికీ అలనాటి 'ఆ పాత' మధురాలు నిలిచి ఉన్నాయంటే అందుకు కారణం రేడియోనే. హిందీ కార్యక్రమాలైన బినాకా గీత్ మాలా, ఛాయా గీత్, భూలే బిస్రే గీత్ వంటి కార్యక్రమాలు దశాబ్దాల తరబడి అభిమానులను అలరించాయి. అందుకే రేడియోలో ఎన్ని కార్యక్రమాలున్నా పాటలకోసమే దానిని ఆశ్రయించేవాళ్లు కోకొల్లలు. అందుకే రేడియో పాటల పెట్టైంది.

మార్కోనీ

జగదీష్ చంద్ర బోస్





స్థాపించబడింది. అమెరికా అధ్యక్షుడిగా హార్డింగ్ ఎన్నికయ్యాడనే వార్తతో 1920, నవంబర్2న తొలి రేడియో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి.

1922మే నెలలో 100 వాట్లు సామర్థ్యం గల రేడియో ప్రసారకేంద్రం లండన్‌లో ఏర్పాటైంది. క్రమక్రమంగా రేడియో ప్రజాదరణ పొందసాగింది. నాణ్యమైన ప్రసారాల కోసం వైర్‌లెస్ పరికరాలు తయారుచేసే కొన్ని కంపెనీలు కలిసి బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బిబిసి) అనే సంస్థను 1922 నవంబర్‌లో స్థాపించాయి.

నవంబర్ 14 నుండి రోజువారీ ప్రసారాలు ప్రారంభమయ్యాయి.

రేడియోనా! వైర్‌లెస్సా?

వైర్‌లెస్ (తీగలు లేకుండా) సమాచార పంపిణీని సూచిస్తూ రేడియో అనే పదం వచ్చింది. 'రేడియేట్' అనే పదానికి 'వ్యాపించడం' అని అర్థం. దాని నుండి 1897లో ఫ్రెంచి భౌతిక శాస్త్రవేత్త ఇడోర్డ్ బ్రాన్లీ రేడియో పదాన్ని ఆవిష్కరించాడు. రేడియోని నామవాచకంగా మొదట వాడింది 1944లో వాల్డో వారెన్ అనే అడ్వటైజింగ్ నిపుణుడు. అమెరికన్ నేవీ ఈ పదాన్ని 1912లోనే వాడటం ప్రారంభించింది. అమెరికాలో 1920లో వాణిజ్య ప్రసారాలు ప్రారంభమయ్యే సరికి 'రేడియో' పదం బాగా వాడుకలో ఉంది. ఆ తరువాత యూరప్, ఆసియాలలో రేడియో పదం వ్యాప్తి చెందింది. కానీ బ్రిటీష్ కామన్‌వెల్త్ దేశాలు మాత్రం చాలా కాలం పాటు 'వైర్‌లెస్' పదాన్నే వాడుతూ వచ్చాయి. ఆ తరువాత వైర్‌లెస్ అనే పదం దాదాపు అదృశ్యమైపోయింది. ఇటీవలి కాలంలో వైర్‌లెస్ మళ్లీ వెలుగులోకి వచ్చింది. **WiFi**, బ్లూటూత్, **WLAN** వంటి సాంకేతిక ప్రక్రియల్లో వైర్‌లెస్ మాట నాటుకుపోయింది. ఇప్పుడు రేడియో అంటే శబ్దతరంగాలను గ్రహించే పరికరమనే మన దృష్టిలో పాతుకుపోయింది.

'టీవీ దెబ్బకు రేడియో ఠా' అనుకున్నారుగానీ...

రేడియో వినడం ఒక జీవనశైలిగా మారిన రోజులున్నాయి. భారీ రేడియోలు (వాల్వులున్నవి) పాత తరంలో గొప్ప ప్రదర్శన ఐటెంలు. క్రమంగా అవి చిన్న చిన్న ట్రాన్సిస్టర్లు ఉన్న రిసీవర్లుగా మారాయి. పూర్వం వాటిని తప్పుగా రేడియోలు అన్నట్లే, కొత్త వాటినీ తప్పుగా ట్రాన్సిస్టర్లు అన్నారు (ట్రాన్సిస్టర్లు ఆ మొత్తం సెట్లో లోపల ఉండే విడిభాగాలు). కరెంటు లేని ఊళ్లలో సైతం బ్యాటరీలతో ట్రాన్సిస్టర్లు ఒక వెలుగు వెలిగాయి. ఈ నాటికీ చాలా ప్రదేశాలలో అవి వాడకంలో ఉన్నాయి.

ప్రపంచవ్యాప్తంగా 1950లలో టెలివిజన్ సేవలు ప్రారంభమవ్వడంతో రేడియో స్వర్ణయుగం దాదాపు ముగిసినట్లే. అప్పటివరకూ పాటలు, నాటికలు, వార్తల కోసం రేడియో దరి చేరిన వారందరూ టీవీల చుట్టూ మూగారు. అయితే టీవీ దెబ్బకు రేడియో ఆఫ్ అయిపోతుందన్న వారు నిరుత్సాహపడ్డారు. రేడియో శ్రోతలు ఎప్పటిలాగే పెరగసాగారు. పైగా ఎఫ్ఎమ్ ప్రసారాలు ప్రారంభమవ్వడంతో కొత్త రకం, కొత్త తరం శ్రోతలు కూడా జోడయ్యారు. సాంకేతికంగా చిన్న చిన్న రేడియోలు, సెల్‌ఫోన్లలో రేడియోలు రావడంతో రేడియో సేవలను అందరూ, అన్ని వేళలా, అన్ని చోట్లా ఆనందించే వాతావరణం ఏర్పడింది.

ఎఫ్.ఎం హవా

ఆ రోజుల్లో వాడే రేడియోలలో ఇప్పట్లా లౌడ్ స్పీకర్లు ఉండేవి కావు. అప్పటో రేడియోలని క్రిస్టల్ సెట్లు అనేవారు. తొలి ప్రసారాలన్నీ మీడియం తరంగాలలో ఎండబ్ల్యు-100 నుండి 550 మీటర్లు), దీర్ఘ తరంగాలలో (ఎల్.డబ్ల్యు-1000 నుండి 2000 మీటర్లు) జరిగేవి. తరంగాల పొడవు ఎక్కువయ్యే కొద్దీ వివిధ ప్రసారాలు ఒక దానితో ఒకటి కలిసిపోయేవి. అందువల్ల చిన్న తరంగాలు (ఎస్ డబ్ల్యు-16-75 మీటర్లు) వాడి ప్రసారాలను స్పష్టంగా దూర ప్రాంతాలకు విస్తరించడం ప్రారంభమైంది. వీటికంటే కూడా ప్రసారాలు స్పష్టంగా వినబడాలంటే ఇంకా చిన్న తరంగాలను వాడాల్సి ఉంటుంది. దీన్నే వెరీ హై ఫ్రీక్వెన్సీ (విహెచ్ఎఫ్) లేదా ఎఫ్ఎం ఫ్రీక్వెన్సీ మాడ్యులేషన్ అంటారు. ఎడ్విన్ హోవార్డ్ అనే అమెరికన్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ ఎఫ్.ఎం. రేడియోని

రేడియోలో 'మన' పాత్ర

రేడియో ఆవిష్కరణకు దోహదపడిన ప్రయోగాలలో ఒకటి 'మన' జగదీష్ చంద్ర బోస్ చేసిందే! 1894లో కలకత్తాలో బోస్ ఒక ప్రయోగం చేశాడు. గన్‌పౌడర్‌ని అంటించి, తీగెలు లేకుండా దూరాన ఉన్న గంటని మోగించగలిగాడు. అప్పటి లెఫ్టినెంట్ గవర్నర్ అయిన సర్ విలియం మెకంజీ సమక్షంలో ఈ ప్రయోగం జరిగింది. 'అదృశ్య అలోక్' (అదృశ్య కాంతి) అనే వ్యాసంలో దీనిని బోస్ వివరించాడు. గోడలు, భవనాల గుండా ఈ అదృశ్య కాంతి సునాయాసంగా ప్రసారమౌతుంది. కాబట్టి ఎటువంటి తీగెల అవసరం ఉండదని బోస్ నిరూపించాడు. బోస్ ప్రయోగానికి ఒక సంవత్సరం ముందు నికోలా టెస్లా ఇటువంటి ప్రయోగమే చేశాడు. ఓ సంవత్సరం తరువాత, 1895లో రష్యాలో పొపొవ్ తన ప్రయోగాలను ప్రకటించాడు. మార్కోనీ తన వైర్‌లెస్ సిగ్నలింగ్ ప్రయోగాల్ని ఇంగ్లండ్‌లో 1897లో చేశాడు-అంటే బోస్ ప్రయోగాలు చేసిన రెండేళ్ల తరువాత! 1896లో బోస్ లండన్ వెళ్లి మార్కోనీని కలిశాడు. వ్యాపార పరంగా టెలిగ్రఫీని వాడటం తనకిష్టం లేదనీ, తన పరిశోధనను ఎవరైనా ఉచితంగా వాడుకోవచ్చనీ బోస్ చెప్పాడు. రేడియో తరంగ పరిశోధనాఫలితాలను బోస్ ఎన్నడూ పేటెంట్ చేయలేదు.



ఆవిష్కరించాడు. ప్రసార విశేషాలక నుగుణంగా వాహక తరంగాల వెడల్పును (ఆంప్లిట్యూడ్) మార్చడం, తరంగాల పౌనః పున్యం (ఫ్రీక్వెన్సీ) స్థిరంగా ఉంచడం ఎఫ్.ఎం. విశేషం. ఇలా చేయడం వల్ల తరంగాల పొడవు 1 నుండి 10 మీటర్ల దాకా ఉంటుంది. కాబట్టి ఎన్ని ప్రసార కేంద్రాలున్నా అన్నీ విడివిడిగా, స్పష్టంగా వినబడతాయి. వివిధ స్థాయిలలో ఉండే అన్ని స్వరాలూ దోషరహితంగా ప్రసారం చేయబడటం ఈ పద్ధతిలోనే సాధ్యమౌతుంది. అంతేగాక శబ్దాన్ని స్టీరియో పద్ధతిలో ప్రసారం చేయడం కూడా ఎఫ్.ఎం. పద్ధతిలో నెరవేరింది. భారతదేశంలో 90ల మధ్య ఎఫ్.ఎం. ప్రసారాలు ప్రారంభమయ్యాయి.

శాటిలైట్ రేడియో

ఒక నిర్దిష్ట దూరం తరువాత రేడియో సంకేతాలు బలహీనపడతాయి. అప్పుడు ప్రసారాలను స్పష్టంగా వినలేము. ఈ సమస్యను పరిష్కరించింది శాటిలైట్ రేడియో. 21వ శతాబ్దపు ప్రారంభంలో ఈ శాటిలైట్ రేడియో/డిజిటల్ రేడియో సేవలను ప్రారంభించింది. అమెరికాలోని వరల్డ్ స్పేస్ శాటిలైట్ రేడియో ఆసియా, ఆఫ్రికా ప్రాంతాలకు ప్రసారాలను అందిస్తోంది. దీనికోసం ఒక ప్రత్యేకమైన రిసీవర్ సెట్, ఆంటెనా అవసరం. కానీ దీనిలోని స్పష్టత మాత్రం అద్భుతం.

హామ్ రేడియో

రేడియో వ్యవస్థని ఒక హాబీగా ఉపయోగించుకుంటూ కొంతమంది ఔత్సా హికులు కలిసి ఏర్పర్చుకున్నదే హెచ్.ఎ.ఎం రేడియో. అసలుకు దీనిని అమెచూర్ రేడియో (ఔత్సాహికుల రేడియో) అనాలి. కానీ హెచ్ఎఎం రేడియో గానే ఇది బాగా ప్రజలకు తెలుసు. కేవలం ఊసుబోక ఊకదంపుడుకే ఈ హెచ్ఎఎం అనుకుంటే పొరబాటు. ఈ రేడియో ఔత్సాహికులు (వీరినే హామ్‌లు అంటారు) శాస్త్రీయంగా, వాణిజ్యపరంగా, సామాజిక సేవలో, ప్రకృతి వైపరీత్యాల సమయాలలో ఎనలేని సహాయాన్ని అందించారు. హామ్‌లు మోర్స్ కోడ్ నుండి వాయిస్ ప్రసారాల వరకు ఎన్నో రకాల పద్ధతులను సమాచార ప్రసారానికి వాడుకుంటారు. ఒకప్పుడు హామ్‌గా ఉండాలనుకుంటే లైసెన్స్, మోర్స్ కోడింగ్‌లో ప్రావీణ్యత ఉండవలసి వచ్చేది. ఫిబ్రవరి 23, 2007నుండి అమెరికాలో ఈ లైసెన్సులను నిషేధించారు. ఆధునిక కంప్యూటర్లు రంగ ప్రవేశం చేశాక డిజిటల్ మోడ్‌లో ప్రసారాలు జరుగుతున్నాయి. పాకెట్ రేడియో అనే పరికరాన్ని వీరు వాడతారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఇతర హెచ్ఎఎం లతో, మాట్లాడటం, పోటీలు పెట్టుకోవడం, అత్యవసర సమాచారాన్ని అవసరమైన వారికి అందించడం వంటివి చేస్తుంటారు. సమాచార మంత్రిత్వ శాఖ నుండి రేడియో స్టేషన్ ఏర్పాటు చేసుకోవడం కోసం లైసెన్సు కోసం దరఖాస్తు చేసుకొని ఒక క్వాలిఫైయింగ్ పరీక్ష రాయాల్సి ఉంటుంది. పన్నెండు సంవత్సరాల వయస్సు పైబడిన వారెవరైనా ఇందుకు అర్హులే. ఎటువంటి విద్యార్హత అవసరం లేదు. మోర్స్ కోడ్, కమ్యూనికేషన్ ప్రొసీజర్, బేసిక్ ఎలక్ట్రానిక్స్ అనే మూడు అంశాలపై పరీక్ష ఉంటుంది. ఏదైనా ప్రదేశంలో సరిపడా అభ్యర్థులు ఉంటే వారికి ఈ పరీక్ష నిర్వహిస్తారు. హామ్ రేడియో సరదాకో కాలక్షేపానికో కాక కాస్త బాధ్యతాయుతంగా కూడా ప్రవర్తించాల్సి ఉంటుంది. ప్రత్యేకించి హామ్‌లు స్వలాభం కోసం, డబ్బు కోసం దీనిని వాడకూడదు. సాధారణ పబ్లిక్ కోసం ప్రసారాలు చేయకూడదు. అంటే మరో హామ్‌తోనే మాట్లాడవచ్చు. అప్పుడప్పుడు షార్ట్‌వేవ్ రేడియోలో హామ్‌లు మాట్లాడుకోవడాన్ని వినొచ్చు. ఇతర వివరాల కోసం హైదరాబాద్, చెర్లపల్లిలోని టెలికాం ఇంజనీరింగ్ బిల్డింగ్ వద్ద సంప్రదించవచ్చు. ఈ హామ్‌లో చేరిన వారు స్వంతంగా రేడియోని తయారు చేసుకోవచ్చు.

❊





కథ

కథా నిలయం
శ్రీకాకుళం

వాస్తవికత

దర్శన్

'మల్లా టౌనులో ప్లాటు కొనాలిగా సారు. ఊళ్ళ పెద్దల్నుంచి వొచ్చిన ఇంటి స్థలం ఉంది. అందుకని కట్టుకున్నా. ఉండటానికనే కట్టుకున్న. అమ్మాల్సిన అవసరం ఏమొస్తది? దేవుడు సల్లగ జూస్తే నాలుగైదు ఏళ్లల్ల అప్ప తీర్చుకుంటే ఇల్లు నిలబడ్తది" అతడిది ఎంతో ఆత్మ విశ్వాసం. కాని నరేష్ అంతరంగంలో శంక తొలుస్తోంది. అతడి ఆర్థిక సూత్రాలు, లెక్కలు అతడి విశ్వాసంలో డొల్ల ఉందేమోననే సందేహం. ఫైనాన్సు మిత్తీలు, చిట్టీ వాయిదాలు కట్టలేకపోతే, ఆ ఇల్లు అమ్మలేక పోతే నారాయణ భవిత అధోగతి అని అతడి అంతరంగం హెచ్చరిస్తోంది.

'చాయ్ హోటలు నారాయణ చనిపోయాడు"

'అట్లా ఎట్లా జరిగింది?

'హార్ట్ ఎటాక్ వచ్చిందంట'

'అప్పులెక్కువై దిగులుతో చనిపోయిండు'

'అప్పులెందుకైనై'

'ఇల్లు కట్టిండు, హోటలు బంద్ అయింది.

'హోటలు ఎందుకు బందైంది?'

ముచ్చట్లు అన్ని ఓ ప్రభుత్వ కార్యాలయంలోని సిబ్బంది విశ్రాంతి గదిలో సాగుతున్నాయి.

'హోటలు ఎందుకు బందు అయింది' ఎవరి నుంచీ వెంటనే సమాధానం రానందుకు మరొకరిచే తిరిగి ప్రశ్న వచ్చింది.

'కట్టిన ఇంటికి వాస్తు దోషమున్నట్లుంది' లక్ష్మీపతి తన భావన వెల్లడించాడు.

'వాస్తు దోషముంటే మనుషులు చనిపోతారా?' నరేష్ విసురుగా అన్నాడు.

'వాస్తు దోషాలు ఉంటే ఆర్థిక నష్టం, అనారోగ్యం వరకే విన్నాను గాని మరణాలు కూడా ఉంటాయా?

లక్ష్మీపతి వాస్తు శాస్త్రాన్ని బాగా అభివృద్ధి చేసినట్లు ఉన్నాడే' అని మరొకరి విస్మయం.

'ఆ ఆఫీసు మొత్తానికి గుమాస్తాల్లో లక్ష్మీపతి అంత అవినీతి పరుడు లేడు. అయిదు రూపాయల్నుంచి అయిదొందల దాకా పుచ్చుకుంటూనే ఉంటాడు. బాగా సంపాదించాడు. పెద్ద ఇల్లు కట్టాడు.

ఇల్లు చూస్తే తన అవినీతి ఎక్కడ పట్టుబడుతుందో అని పూజలు బాగా చేయించాడు. ఆధ్యాత్మిక గురువుకు శిష్యుడిగా మారాడు. గురూజీ సలహా మేరకు ఇల్లు సగం నిర్మాణంలో ఉండగానే ప్లాను సవరించాడు. ఆ గురూజీకి రాజకీయ నాయకులతోనూ సంబంధాలున్నాయి. అప్పట్నుంచి చాయ్ హోటల్లోను, బస్టాండుల్లోను, పిచ్చాపాటి మాటల్లోనూ నీతి సూత్రాలు వల్లెవేస్తుంటాడు. ఇంటి ప్లాను సవరించి మార్పులకు ముప్పై వేల దాకా అదనపు ఖర్చు భరించాడు. ఆ ఖర్చుల్ని తన అవినీతి ద్వారా పూడ్చుకున్నాడు. అవినీతిని కప్పిపుచ్చి తన అదృష్టం వల్లనే ఆస్తి కలసి వచ్చిందని చెప్పుకుంటాడు.

తమ ఆఫీసుకు ఎదురుగా రోడ్డుకు ఆవలి వైపు నారాయణ టీ కొట్టు ఉండేది. నాలుగు రోడ్ల కూడలికి ఓ వంద అడుగులలోపు దూరంలోనే ఉండేది. వెనుక పెట్రోలు బంకు ఉంది. రోడ్డుకు బంకుకు మధ్య డబ్బా కొట్లు ఉండేవి. దగ్గర్లో పక్క పక్కనే నాలుగైదు ప్రభుత్వ కార్యాలయాలున్నాయి. కాబట్టి నారాయణ చాయ్ హోటల్‌కి బాగా గిరాకీ ఉండేది. పొరుగూళ్లకు పోవడానికి బస్టాపు కూడా పక్కనే. కిలో మీటరు దూరంలో ఉన్న బస్‌స్టాండ్‌కు పోలేక దగ్గర్లోని వారు, మార్కెట్టుకు వచ్చి పోయేవాళ్ళు ఈ బస్టాపు నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. అందుకని గిరాకీ బాగానే ఉండేది. చౌకలో కమ్మని టీ ఇచ్చేవాడు నారాయణ.

ఓ రోజు 'నారాయణా! రోజుకు ఎంత మిగుల్తుంది నీకు?' అన్నాడు నరేష్.

'చాయ్ పత్తకు', పాలకు, చక్కెరకు, గ్యాసుకు పోగా మూడు నాల్గు వందలు మిగుల్తుంది సార్' అన్నాడు నారాయణ.

'ఫర్వాలేదు. నెలకు పది వేల దాకా సంపాయిస్తున్నానంటవు. మాకు జీతాలు కూడా అంతేలే' తమ వేతనాలతో పోల్చాడు నరేష్.

'మీరు ఒక్కరే పని జేస్తరుగా సార్. పదిగంటలకొచ్చి అయిదు గంటలకు పోతారు. మేము తెల్లారంగా మొదలు పెడితే రాత్రి ఏడు, ఎనిమిది గంటలదాకా నయ్యే. నా భార్య పిల్లలు కూడా పని జేస్తరుగా' శ్రమకు పోలికే లేదని నారాయణ అభిప్రాయం.

'మీరన్నంత రాదుగాని ఆదివారాలు, సెలవు రోజుల్లో గిరాకీ తక్కువుంటుంది' అని తిరిగి అన్నాడు.

అతడి సంపాదన తెలుసుకున్న ఏడుకొండలు నారాయణతో చిట్టీ కట్టించాడు. ఏడు కొండలు నరేష్ ఆఫీసులోనే అటెండరు. చిట్టీలు నడుపుతాడు. లక్ష రూపాయల చిట్టీ. ఆ చిట్టీ ఎత్తి ఇల్లు కట్టాడు నారాయణ. సరిపోకపోతే ఫైనాన్స్‌లో అప్పు తెచ్చి, తెలిసిన వారి వద్ద చే బదులు తెచ్చి ఇల్లు పూర్తి చేశాడు. గృహ ప్రవేశానికి తన రెగ్యులర్ కస్టమర్లు అయిన ఆఫీసు సిబ్బంది అందర్నీ పిలిచాడు. కొందరు వెళ్ళారు. కొందరు వెళ్ళ లేదు. నరేష్ వెళ్ళ లేదు. రెండు రోజుల తర్వాత హోటలు తెరిస్తే మరో రెండు రోజులకు గానీ ఆ హోటలుకు వెళ్ళలేదు అతడు.

'మా ఇంటి ఫంక్షనుకు రాలేదెందుకు సార్?' అడిగాడు నారాయణ.

'ఊళ్ళో లేను, ఆఫీసు పని మీద వెళ్ళాను' అని చెప్పాడు నరేష్.

'ఇల్లు పూర్తి కావడానికి ఎంత ఖర్చయ్యింది నారాయణ' మాటల కొనసాగింపుగా అడిగాడు.

'నాల్గు లక్షల దాకా అయ్యింది సార్'

'అంత డబ్బు ఎట్ల సమకూర్చుకున్నావ్?'

'చిట్టీలు ఎత్తితే రెండు లక్షల దాకా వచ్చాయి. రెండు లక్షల అప్పు చేశాను. చిట్టీ వాయిదాలు, అప్పులకు, వడ్డీలకు నెల నెలా కట్టాలే'

'అంత డబ్బు పెట్టి పల్లెటూళ్ళో ఇల్లు కట్టడం అవసరమా. అదే పట్నంలో అయితే ఇబ్బందులొచ్చినప్పుడు తిరిగి అమ్మితే డబ్బులొస్తాయి. ఊళ్ళో ఎవ్వరు కొంటారు?'.

పట్నానికి దగ్గర్లో ఉన్న శివారు గ్రామం నారాయణది. ఒక్క ఇంటిస్థలం తప్ప నిర్మాణానికి అయ్యే ఖర్చంతా పట్నంతో

సమంగానే ఉంటది. కూలి కూడా పట్నంలో ఉన్నట్టే వుంటుంది.

'మల్లా టౌనులో ప్లాటు కొనాలిగా సారు. ఊళ్ళ పెద్దల్నుంచి వొచ్చిన ఇంటి స్థలం ఉంది. అందుకని కట్టుకున్నా. ఉండటానికనే కట్టుకున్న. అమ్మాల్సిన అవసరం ఏమొస్తది? దేవుడు సల్లగ జూస్తే నాలుగైదు ఏళ్లల్ల అప్పు తీర్చుకుంటే ఇల్లు నిలబడ్తది" అతడిది ఎంతో ఆత్మ విశ్వాసం. కాని నరేష్ అంతరంగంలో శంక తొలుస్తోంది. అతడి ఆర్థిక సూత్రాలు, లెక్కలు అతడి విశ్వాసంలో డొల్ల ఉందేమోననే సందేహం. ఫైనాన్సు మిత్తీలు, చిట్టీ వాయిదాలు కట్టలేకపోతే, ఆ ఇల్లు అమ్మలేక పోతే నారాయణ భవిత అధోగతి అని అతడి అంతరంగం హెచ్చరిస్తోంది.

ఓ ఆర్నెల్లు గడిచిపోయాయి. ఉదయం పదకొండున్నర గంటలప్పుడు ఏడు కొండలు నారాయణ హోటలు ముందు గొంతు పెంచుకొని అరుస్తున్నాడు. ఎగిరెగిరి నారాయణ మీదికి ఉరుకుతున్నాడు. మూడు నెల్ల నుంచి అతడు చిట్టీ కిస్తీలు చెల్లిస్తలేడంట. అదీ అతడి కోపం.

విచారిస్తే మూడు నెలల నుంచి గిరాకీ తగ్గిందట. కారణం పెట్రోలు బంకు గిరాకీ ఎక్కువైంది. రద్దీ పెరగడంతో వచ్చేపోయే వాహనాలకు ఒక వైపు వున్న రోడ్డు ఇరుకుగా, ఇబ్బందిగా తయారైంది. రెండో వైపు దబ్బా కొట్టు అడ్డంకి లేకుండా తీసేస్తే రెండో వైపు కూడా రోడ్డు ద్వారా వాహనాల రాకపోకలకు అనుకూలమవుతుంది. రోడ్డుకు, బంకుకు మధ్య వున్న దబ్బాల్ని లేపేస్తే సరిపాయే అనుకున్నాడు బంకు యజమాని. మున్సిపల్ అధికార్లని సంప్రదించాడు. ఈ స్థలం కొంత రోడ్డు భవనాల శాఖది, కొంత పెట్రోలు బంకు యజమానిది. కావున మీ దబ్బాల్ని తీసెయ్యమని, తీయకపోతే బుల్డోజరుతో తొలగిస్తామని హెచ్చరించారు.

పేద దబ్బా కొట్టు వాళ్ళు అంతా వారం రోజులు గడువు అడిగారు. నారాయణ తన చాయ్ కొట్టును పక్క సందులోకి మార్చుకున్నాడు. బస్టాపులో కూడలి వద్ద కంటే గిరాకి తగ్గింది. క్రమం తప్పకుండా తన హోటల్లో టీ తాగే ఆఫీసుల వాళ్ళు, షాపు గుమస్తాలకే పరిమితమైంది గిరాకీ. ఆదాయం తగ్గింది. డబ్బు సర్దుబాటు గాక కిస్తీలు కట్టలేక పోతున్నాడు.

మూడు రోజుల్నుంచి నారాయణ హోటల్ తీయడం లేదు. ఏడుకొండల్ని అడిగితే బంద్ జేసిండు అన్నాడు. 'మరి అతడి ఉపాధి ఎట్ల అంటే' హైవే పక్కన దాబా హోటలు పెడ్తున్నాడు. రోడ్డు పక్కన చెల్క ఉన్న రైతును కిరాయికి జాగా అడిగిండంట. ఇస్తానన్నాడంట. 'సుట్టూ తడకలు కట్టి లోపలికి, బయట పందిరి కూడా తాటాకులతో కప్పుతాడంట. ఓ వారం రోజులు పట్టొచ్చు' అన్నాడు ఏడుకొండలు.

'మరి మనోళ్లకు దగ్గర్లో రెండు రూపాయలకు చాయ పోసేది ఎవ్వరు?'

'దూరం పోవల్సిందే. లేకపోతే ఉడిపి హోటల్లో మూడు రూపాయలకు తాగాల్సిందే'



'ఇంట్లోకి గాలి -వెలుతురు ధారాళంగా రాకపోతే మనిషికి చికాకు కల్గుతుంది. వంట గదిలోంచి చూస్తే వీధి గుమ్మం కనబడాలె. అంతేగాని ఆగ్నేయం అని ఓ మూలకు వంట చేస్తూ కుర్చుంచే ఆ ఇల్లాలికి ఇంట్లోకి వచ్చే వాళ్ళు కన్పించరు. తనకున్న స్థలాన్ని బట్టి అనువుగా, సౌకర్యంగా ఇల్లు కట్టుకోవాలె గాని వాస్తు అని ఇబ్బందులు తెచ్చుకోవద్దు' అన్నాడు నరేష్.

అన్నాడు ఏడు కొండలు.

❂❂❂

'నారాయణ దాబా హోటలు కాలిపోయిందంట ప్రారంభించి రెండు నెల్లు దాటినట్లుంది' ఆఫీసు తెరవగానే ఏడుకొండలు మోసుకొచ్చిన మొట్ట మొదటి వార్త ఇదే. అతడి మొఖంలో దిగులు ప్రస్ఫుటమౌతుంది. అతడి దాబా హోటలు బాగా సాగితే తన చిట్టీ కిస్తీలు కట్టేవాడు. ఇప్పుడు బాకీ ఎట్లా వసూలు చేసుకోవాలనేది అతడి చింత.

'ఎట్ల తగల బడిందట' ఓ గుమస్తా ప్రశ్న.

'తెలవదు. పక్క హోటలు వాడు ఏదో కుట్ర చేసుంటడు. ఈ హోటలు పక్కాగా నడిస్తే అతడి బేరం తగ్గుతుందని ఏదో చేసుంటడని అనుమానం. దాని తడికలకు, తాటాకులకు పెట్టిన ఖర్చు కూడా జమకాలేదు. ఇట్ల అయిపోయింది" వివరించాడు ఏడుకొండలు.

'నెత్తిమీద శని కూర్చుంటే ఇట్లానే జరుగుతుంటుంది' మరో గుమస్తాది కర్మ సిద్ధాంతము.

ఈ సంఘటన జరిగి మరో రెండు నెల్లు దాటింది. ఇప్పుడే వార్త నారాయణ చనిపోయాడని. ఇల్లు బేవాస్తుగా కట్టాడు కాబట్టి ఇంత అరిష్టం జరిగిందంటాడు లక్ష్మీపతి.

'ఇల్లు కూల గొట్టాలె' అన్నాడు ఇంకొకడు.

నరేష్‌కు చిర్రెత్తుకొచ్చింది. 'ఇల్లు కూలగొడ్తే నారాయణ బతుకుతాడా! అతడి శవం ప్రాణం పోసుకొని లేచి వస్తదా' అన్నాడు.

'అరె పిచ్చోడా! అతడికి ఆయుష్షు ఇంత వరకే ఇచ్చాడు. పోయాడు. ఈ నడమంత్రపు శాస్త్రమేందిరా' అన్నాడు మరో గుమస్తా నరసింహం.

'ఇంట్లోకి గాలి - వెలుతురు ధారాళంగా రాకపోతే మనిషికి చికాకు కల్గుతుంది. వంట గదిలోంచి చూస్తే వీధి గుమ్మం కనబడాలె. అంతేగాని ఆగ్నేయం అని ఓ మూలకు వంట చేస్తూ కుర్చుంచే ఆ ఇల్లాలికి ఇంట్లోకి వచ్చే వాళ్ళు కన్పించరు. తనకున్న స్థలాన్ని బట్టి అనువుగా, సౌకర్యంగా ఇల్లు కట్టుకోవాలె గాని వాస్తు అని ఇబ్బందులు తెచ్చుకోవద్దు' అన్నాడు నరేష్.

వాస్తువాది పళ్ళు ఇకిలించాడు.

'నారాయణ చనిపోయాడు. ఆ ఇల్లు కూల్చాలంటున్నావు. అతడేమి తిరిగి లేచి రాడు. ఆ ఇంటి నిర్మాణానికి వెచ్చించిన నాల్లు లక్షలు తిరిగి రావు. కూల గొట్టడానికి మరికొంత ఖర్చు. అట్లాగాక అది అమ్మి అప్పులు తీరిస్తే అతడి భార్య పిల్లలు ఒడ్డున పడ్తారు.

'వాస్తు దోషమున్న ఇంటిని ఎవరు కొంటారు?' లక్ష్మీపతి వాదనకు మరొక ఆసరా.

'ఎవరూ కొనకపోతే ఆళ్ళకో గూడు ఉంది. ఉంటారు. మళ్ళా ఇల్లు కట్టుకోవాలంటే వాళ్ళవల్ల అవుతుందా? ఇల్లు మిగుల్తుంది. నువ్వు లేనిపోని సలహా లిచ్చి వాళ్ళని నిండా ముంచకు గట్టిగా, మందలిస్తున్న స్థాయిలో అన్నాడు నరేశ్.

❂❂❂

అటెండరు ఏడుకొండలు వ్యాపార దక్షత కలవాడు. నారాయణ చిట్టీ ఎత్తి ఇల్లు కట్టాడు. వాయిదాలు వసూలు కాలేదు. వసూలు కాకుంటే తాను మునగాలె. మనక్కుండా తేలడానికి ఎన్నో ఆలోచనలు చేశాడు. ఇల్లు అమ్మించాలంటే శివారు గ్రామంలో బడుగు జీవుల ఇళ్ళ మధ్యన అంత ధర పెట్టి కొనేవారు ఎవ్వరూ ఉండరు. ఉపాయం ఆలోచించాడు. ఆ ఇల్లు సారా కొట్టుకు అనువైందని తోచింది. అక్కడ సారా కొట్టు పెడితే గిరాకీ బాగా ఉంటుందని సారా కాంట్రాక్టరుకు నచ్చచెప్పాడు. నారాయణ భార్యతో మాట్లాడి అద్దెకు ఇప్పించాడు. నెల నెలా అద్దె డబ్బులతో తన చిట్టీ వాయిదాలకు జమ చేసుకుంటానికి సమ్మతి తీసుకున్నాడు. తన బాకీ తీరితే ఇల్లు మిగులుతుందని సముదాయించాడు. అతడి పథకం పారింది.

అదే ఆఫీసు. టీ విరామ సమయం. మళ్లీ కళ వచ్చింది. పిచ్చాపాటి కబుర్లు. భావ వాదానికి, వాస్తవికతకు -లక్ష్మీపతికి, నరేష్‌కు మధ్యన జరిగే చర్చలు బాగా వినేవాడే కాని ఏడుకొండలు ఏ పక్షం వహించేవాడు కాదు. తన చిట్టీలు వడ్డీలు. అవే చూసుకునే వాడు. కాని ఈ రోజు.

'లక్ష్మీపతి సారు! నారాయణ ఇంటికి వాస్తు దోశమంటివి. సారా కొట్టు బ్రహ్మాండంగా నడుస్తున్నది. ఒక్కసారి పోయి చూసిరా. సాయంత్రం పూట సూస్తిరంటే జనమే జనం. ఫుల్లుగా తాగి జోగాడుతుంటారు. సారా సేరుకు లాభాలే లాభాలు. ఆ ఇల్లు తనకు అమ్మమంటున్నాడు. బజారు ధరకన్నా లక్ష రూపాయలు ఎక్కువే ఇస్తానంటున్నాడు' అన్నాడు ఏడుకొండలు.

'ఏమోరా బాబు! అంతా అయోమయం. నీకు కూడా అలుసైతినేందిరా ఏడుకొండలూ!' అంటూ తనను ఎవరో పిలుస్తున్నట్లుగా అక్కడి నుంచి నిష్క్రమించాడు లక్ష్మీపతి.

❄

డా॥ జె.పి. వైద్య

'కీలుగుర్రం' బ్రహ్మండమైన విజయ భేరీ మోగించాక- కాస్త సీరియస్ చిత్రాల వైపు దృష్టి సారించారు ఆయన. కీలుగుర్రం తర్వాత త్రిపురనేని గోపీచంద్ గారితో 'లక్ష్మమ్మ' నిర్మించడం ఆయన ఉద్దేశం. కాని, ప్రతిభావాళ్ళు తెలివిగా పావులు కదిలించి 'శ్రీలక్ష్మమ్మ కథ' తీశారు. అందులోనూ అంజలి, నాగేశ్వరరావు గార్లే! ప్రతిభావాళ్ళు అంతటితో ఆగలేదు. వెను వెంటనే 'స్వప్నసుందరి' తీశారు. రిలీజ్ చేశారు. కాసులేరుకున్నారు. అన్ని జానపద కథల్లాగే ట్రిక్, ట్విస్టల 'దాదాగిరి' కీలుగుర్రంలోనూ సాగింది. నాగేశ్వరరావు, అంజలి గారివి విభిన్న పాత్రలు. అనగనగా ఓ రాజు, ఓ రాణి. వాళ్ళు వేటకు వెళ్తారు. రాజు అందమైన స్త్రీ వలలో పడ్తాడు. ఆమె మానవ రూపంలో ఉన్న రాక్షస స్త్రీ. రాజు అందమైన స్త్రీ వలలో పడ్తాడు. ఆమె మానవ రూపంలో ఉన్న రాక్షస స్త్రీ. రాజు భార్యను అడవిలోనే వదిలేసి రాక్షస స్త్రీతో రాజ్యానికి తిరిగి వెళ్తాడు. రాణికి ధైర్య సాహసాలూ, శౌర్య పరాక్రమాలనూ పుణికి పుచ్చుకున్న కొడుకు వుంటాడు.

ఇన్నాళ్ళైనా కీళ్ళు అరగని 'కీలుగుర్రం'!

కథ జీవితంలాగా ఉండదు. జీవితం కథ మాదిరిగా కన్పించదు.

కథల్లో పాత్రకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు జీవితంలో వ్యక్తులకు ఉండవు.

అధివాస్తవికతకు చిహ్నం జీవితం అనుకుంటే వాస్తవికతకు దగ్గరగా రావడానికి ప్రయత్నిస్తుంది కథ...!

ఇలా ఉంటుంది జీవితం అని చెప్తే... ఇలా ఎందుకు ఉండకూడదు అని కథ నిరూపిస్తుంది.

సినీ ప్రపంచంలో కథల్లో ఇమిడి ఇంకా చిన్న చిన్న కథలు ఆత్మీయంగా ముచ్చటిస్తాయి. తెరమీద కైపెక్కేలా 'జాదూ' కూడా చేస్తాయి.

హ్యారీపోటర్, టామ్ అండ్ జెర్రీ, పవర్ రేంజర్స్, డొనాల్డ్ డక్, సూపర్ మ్యాన్, స్పైడర్ మాన్ 'ఝట్కా'లకు అదిరి పడి, ఆశ్చర్యపోయి కళ్ళు తేలేసి మరీ చూస్తున్న ఈ తరం 'బుడత'లకు ఆ తరం అందాలు అంతగా తెలియక పోవచ్చు!

డిస్కవరీ చానెల్స్‌తో దోస్తీ చేసే ఈ తరం 'బుడుగు'లకు 'అనకొండ'లు తెలుసు... 'డైనోసార్లు' తెలుసు... 'నార్నియా'ల ముచ్చట్లూ తెలుసు!

-'ఏహ్హె! గా పాత జమానా లొల్లి ఏందీ? బేకార్!! ఈ జమానా గురించి తెలుసుకోండ్రి జర్రంత! చూడున్రి...! దునియా ఎంత బదలాయించి పోయింది.! ఖట్కు ఒత్తంగానే కామిక్లు షురైతాన్నయి. బటన్ ఒత్తక ముందే చ్యానెల్లు మార వట్టినయి. చిన్నోడికి కార్టూన్నెట్‌వర్క్ కావాలె. ఆడెప్పుడూ సాలిగూడు జాలెల చిక్కు కున్న పురుగు తీరుంటడు. ఫాల్తుగాడు. అండ్లనే మున్గుతడు.. అండ్లనే చస్తడో రోజు కండ్లు గుడ్డైపోయి. పెద్దోడు క్రికెట్లపడ్డాడు. పోరగాండ్లు చదువుతలేరు. ఆగమాగం అయి పోతున్రు. ఏమన్న అంటే గుర్రుమంటున్రు... ఎండకాలం ఛుట్టీలల్ల గూడ చదువ్వడేనా! హ్యాట్! మేం చదవం ఫోన్రి....! గిట్లనే కిరికిరి చేస్త వచ్చ సంవత్సరం ఫేలైతమ్! మీ ఇష్టం అని బెదిరిస్తున్రు...! జమానా బదలాయించి పాయా!'

అని 'చిటపట' పడే సినీ దునియా మిత్రులకు ఒక్క ముచ్చట చెప్పాలి మరి! ప్రతీ తరంలో 'జమానా' ఇలాగే బదలాయించింది. అది సృష్టిచక్రం. మనం ఆ చక్రాన్ని తిప్పుతూ సరదాగా ఓ ఐదారు దశకాలు వెనక్కి వెళ్దాం.

ఆ తరంలోని 'బుడుగు'లు నేడు 'బుడుగు'లను ఒళ్ళో కూచోబెట్టుకొని కథలు చెప్పే 'తాతయ్య' లై ఉండొచ్చు!

ఆ తరంలోనూ 'అల్లావుద్దీన్ అద్భుత దీపాలుండేవి.

'అలీబాబా నలభై దొంగలూ ఉండేవారు.

మన తెలుగు వాళ్ళు కూడా సినీ ప్రపంచాన్ని 'న భూతో న భవిష్యత్'లా కళ్ళు చెదిరిపోయే లాంటి చూడ చక్కటి అందమైన చిత్రాలనందించారు. అవి శ్వేత శ్యామాలైనా, నేటికీ అలరిస్తున్నాయి.

నేటికి 59 సంవత్సరాల క్రితం 'బాలరాజు' గారు 'కీలుగుర్రం' ఎక్కి గగన సీమల్లో విహరించి వచ్చారు.

మేమంతా చిన్నప్పుడు 'ఆ' అని నోరు తెరచి చాలా సేపు అలాగే ఉంచి, నోరు మూయటం మరచి పోయిన వాళ్ళమే!

1940 దశకం ఆఖరాఖర్న తెలుగు సినీ పరిశ్రమను జానపద చిత్రాలే శాసించాయి.

వాహినీ వారి 'గుణసుందరి కథ' - స్వస్తిక్ వారి 'ధర్మాంగద'- భరణి వారి 'లైలా మజ్నూ' - ఓరియంటల్ వారి 'రక్షరేఖ' కొన్ని ఉదాహరణలు.

మరో కాశీ మజిలీ కథ ఆ రోజుల్లో యువకుల్నీ-బుడుగుల్నీ -తాతయ్యలనూ తెలుగు వెండి తెరకు కట్టి పారేసింది అదే 'కీలుగుర్రం'.

నాగేశ్వరరావు గారు ఆంధ్రుల అపురూప కళాకారుడు. ఆయన్ను తెలుగు చిత్రసీమకు పరిచయం చేసిన వారు ఘంటసాల బలరామయ్య గారు. 1939లో మన 'నాగేసర్రావ్' వేసింది 'ధర్మపత్ని'లో అతి చిన్న చిటికెడు పాత్ర. చిన్నా చితకా పాత్రల తర్వాత 1948లో 'బాలరాజు'లో కాస్తంత గుర్తింపు వచ్చింది. అదీ జానపద కథా నాయకుడిగా మాత్రమే. 'సీతారామ జననం' తోనూ గుర్తింపు కొనసాగింది.

'బాలరాజు' కథంతా దేవుళ్ళ కథ.... యక్ష యక్షిణీల ముచ్చట!

ఎస్. వరలక్ష్మి మధురస్వరం ఆ చిత్రానికి ఎంతో వన్నె తెచ్చి పెట్టింది. అప్పటి 'కోరమీసం నాగేసర్రావు'ను చూసి మనం ఈనాడు ఎంతగా నవ్వుకున్నా ఆ రోజుల్లో అందరూ ఎగిరెగిరి చూసిన వాళ్ళే! ఆ ముచ్చట్లు ఆ తరం వాళ్ళకు తెలుసు.

1949లో వచ్చిన 'కీలు:ఽర్రం'తో

మాత్రం మన ఎవర్ గ్రీన్ నాగేశ్వరరావు ఏకంగా తారా పథానికెళ్ళిపోయారు. దెబ్బకు 'హీరో' అయిపోయారు. చెక్కగుర్రం కూడా అందరి మనస్సుల్లో 'ఫెవికాల్' పెట్టి మరీ అంటుకుపోయింది.

1949లో కీలుగుర్రం ద్వారా 'ఏయన్నార్' జానపథ కథానాయకుడిగా నిలదొక్కుకుంటే అటు 1949లోనే ఎంఆర్ఏ ఫిల్మ్స్ వారి 'మన దేశం' చిత్రం ద్వారా ఎన్.టి.ఆర్. చిత్ర రంగ ప్రవేశం చేశారు.

తర్వాతి రోజుల్లో వాళ్ళిద్దరు, విడివిడిగానూ, అప్పుడప్పుడు కలిసి 'చరిత్ర' రాశారు. 'భూగోళం' గెలిచారు.

మీర్జాపురం రాజావారికి ఓ సినీ స్టూడియో ఉండేది. దాని పేరు 'శోభనాచల స్టూడియో'. అయితే ఆయన దృష్టంతా బాక్సాఫీసు మీద 'రూకల బాక్స్' మీద ఎక్కువ ఉండేది. దర్శకుల కళా ప్రతిభలు అన్నీ తర్వాత ముచ్చట్లు అనే ధోరణి వారిది. శోభనాచల చిత్రం దర్శకుడు 'చిత్రపు నారాయణమూర్తి'. ఆయన సాంస్కృతిక 'సినీ దృష్టి' ఎంతో పరిపక్వమైంది. ఆయన ప్రతిభా పాటవాలున్న దర్శకుడే. కాని - నిర్మాత 'మీర్జాపురం రాజావారి' వ్యాపార దృష్టితో 'ప్రతిభ' వెనకే నిలబడి పోయి కనుమరుగై పోయింది. 'దక్షయజ్ఞం'- 'ప్రహ్లాద'- 'మదాలస' 'జరాసంధ' లాంటి సినిమాల్లో ఆయన ప్రతిభ అంతగా కొట్టొచ్చినట్టు కన్పించడానికి, తెరవెనక కారణం మీర్జాపురం రాజావారి 'రాజ దాదాగిరి'. అందుకే చక్కటి అవకాశం రాగానే చటుక్కున నారాయణ మూర్తి గారు చక్కగా జారిపోయి 'బ్రహ్మరథం' చిత్ర దర్శకుడిగా వెళ్ళిపోయారు.

ఇక రాజావారికి దర్శకుడి కుర్చీలో ఆసీనులు కాక తప్పలేదు.

'నసీబ్ జోర్‌దార్‌తో కౌన్ క్యా కర్ సక్తా?' అంటారు పెద్దలు. అంటే అదృష్టం అద్భుతంగా ఉంటే ఎవరేం చేయగల్గుతారు? అని అర్థం.

నాగేశ్వర్రావ్ గారి చలాకితనం- అంజలీదేవి ముగ్ధ మనోహర రూపం - అందచందాలు - ఘంటసాల గారి గిలిగింతలు 'జోర్‌దార్' సంగీతం- 'కీలుగుర్రం'- కీళ్ళు ఏ మాత్రం అరగకుండా ఆకాశవీధిలో వీరవిహారం చేసింది. కాసుల రాసులు వర్షించింది.

నిజానికి 'రాజావారు' గొప్ప దర్శక మహాశయులేం కారు. నిజానికి ఆయన దర్శకత్వం వహించిన అతి తక్కువ చిత్రాల్లో 'కీలుగుర్రం' ఒకటి. తొలి రోజుల్లో ఆయన 'జయా ఫిల్మ్స్' బ్యానర్‌తో చిత్ర నిర్మాణం చేశారు.

"మహానంద'-'జరాసంధ'-'భోజ కాళిదాసు'- జీవన జ్యోతి'-'దక్షయజ్ఞం' లాంటి చిత్రాలకు ఆయన నిర్మాత.

'కీలుగుర్రం' బ్రహ్మాండమైన విజయ భేరీ మోగించాక- కాస్త సీరియస్ చిత్రాల వైపు దృష్టి సారించారు ఆయన. కీలుగుర్రం తర్వాత త్రిపురనేని గోపీచంద్ గారితో 'లక్ష్మమ్మ' నిర్మించడం ఆయన ఉద్దేశం. కాని, ప్రతిభావాళ్ళు తెలివిగా పావులు కదిలించి 'శ్రీలక్ష్మమ్మ కథ' తీశారు. అందులోనూ అంజలి, నాగేశ్వరరావు గార్లే! ప్రతిభావాళ్ళు అంతటితో ఆగలేదు. వెను వెంటనే 'స్వప్నసుందరి' తీశారు. రిలీజ్ చేశారు. కాసులేరుకున్నారు. అన్నీ జానపద కథల్లాగే ట్రిక్, ట్విస్ట్‌ల 'దాదాగిరి' కీలుగుర్రంలోనూ సాగింది. నాగేశ్వరరావు, అంజలి గారివి విభిన్న పాత్రలు. అనగనగా ఓ రాజు, ఓ రాణి. వాళ్ళు వేటకు వెళ్ళారు. రాజు అందమైన స్త్రీ వలలో పడ్డాడు. ఆమె మానవ రూపంలో ఉన్న రాక్షస స్త్రీ. రాజు అందమైన స్త్రీ వలలో పడ్డాడు. ఆమె మానవ రూపంలో ఉన్న రాక్షస స్త్రీ. రాజు భార్యను అడవిలోనే వదిలేసి రాక్షస స్త్రీతో రాజ్యానికి తిరిగి వెళ్ళాడు. రాణికి ధైర్య సాహసాలూ, శౌర్య పరాక్రమాలనూ పుణికి పుచ్చుకున్న కొడుకు వుంటాడు. అన్ని సినిమాల్లాగే రెండు రీళ్లల్లో రెండు పాటలవుతూనే కొడుకు పెద్దవాడై పోయి, మంచి పనులు చేసి, తంత్ర శక్తులున్న 'కీలుగుర్రా'న్ని సంపాదిస్తాడు. అంతే! అక్కడే అసలు మజా ప్రారంభమవుతుంది.

కీలుగుర్రం కీళ్ళూ, గాలిలోకి ఝుమ్మంటూ ఎగరడాలూ, దిగడాలూ, వేగంగా కదిలే మబ్బులూ, తెలివిగా కీళ్ళు తిప్పే నాగేసర్రావూ....!

మీర్జాపురం రాజా

ఘంటసాల

మనం నేటి దాకా మరచి పోలేదు కదా!

రాక్షసులూ- యుద్ధం - అమ్మాయిలూ- సుఖాంతం!

'కాదు సుమా- కల కాదు సుమా' అనే పాట యమ పాపులర్! కొంత మంది విశ్లేషకులు చెప్పినట్టు- అంతకు ముందు వచ్చిన 'బాలరాజు'లోని 'ప్రతి రూపం నీయరయ్యా' లాంటి పాపులర్ పాటను కూడా 'కీలుగుర్రం' పాటలు వెనక్కి నెట్టేశాయి.

మనం చిన్న వాళ్ళమా? 'క్యూ'లో ఉన్న వాళ్లను, నేల .టిక్కట్‌లో ఉన్న వాళ్లను నెట్టేస్తూ 'ఝుమ్మని' ఎగిరి ఈ తరం 'హ్యారీ పోటర్' దాకా చేరుకోలేదు? మన మెదడు మహా తెలివైనది కదా!

'అన్నా...' గా హ్యారీ పోటర్ గాడు బూజు కర్ర మీద ఆకాశంల చక్కర్లు కొట్టిండులే! మన నాగేసర్రావ్ చిన్నోడా? మన కీలు గుర్రం చిన్నదా? హ్యారిగాడు బర్ర మీద తిరుగుతే గింత గనం మురిసి పోతరేంది హోలాగానితీరు? గుర్రం మీద బ్యాలెన్సు తప్పకుంట, కింద పడకుంట నాగేసర్రావ్ ఎన్నడో ఆకాశంలో చక్కర్లు కొట్టిండు గద!

ఏమన్న అనూ! అనోసరంగా తెల్లోళ్లను నెత్తిమీద ఎక్కించుకుంటం అన్నా! కాని మనం నిఝంగానే గొప్పోళ్ళం!!"

కీలుగుర్రం ఎక్కిన బాలరాజు మళ్ళీ తిరిగి వెనక్కి చూడలేదు. నేటిదాకా? మరి మనం!

మన దృష్టి ఎప్పుడూ ముందే కదా!

కొత్త సీన్మ పోస్టర్ల వైపు!!

దీనిపై మీ స్పందనను రచయితకు తెలియచేయవచ్చు.

ఫోన్ : 08732223622



వీరి వీరి గుమ్మడి పండు

జవాబు

వీరి వీరి
గుమ్మడి పండు
వీరి
పేరు
నాగేశ్వరరావు

మనసా... తెలుసా?

హిప్నో కమలాకర్
ఫోన్ నెం: 9390044031

ఏదో పోగొట్టుకున్నట్టుంటా...

ఎప్పుడూ ఏదో పోగొట్టుకున్నట్టు దిగులుగా కనిపిస్తాను. అలాగని నాకు ఏ జబ్బు లేదు, సమస్య లేదు. కాని ఉల్లాసంగా ఉండలేకపోతున్నాను. ఏది ఆలోచిస్తున్నా దానిపైన ఆసక్తి లేనట్లు ఉంటాను. కాని అన్ని పనులు చేసుకుంటాను. నేను ఉద్యోగం చేస్తున్నాను. సలహా ఇవ్వగలరు?

ఝాన్సీలక్ష్మి, వినుకొండ.

మీరు వేసుకునే బట్టలు, తినే తిండి కూడా డల్‌గా ఉండేలా చేస్తాయి. మీరు రోజూ తినే ఆహార పదార్థాలు, పాల ఉత్పత్తులు, మాంసాహారం, తేనె, సోయా, ఆకు కూరలు తప్పకుండా తీసుకోవడం ద్వారా మెదడును చురుకుగా ఉండేలా చేసుకోవచ్చు. అలాగే మీకు ఇష్టమైన రంగు బట్టలు వేసుకోవటం ద్వారా ఉత్సాహంగా ఉండవచ్చు. వ్యక్తిగత వికాసానికి సంబంధించిన జోక్స్ పుస్తకాలు చదవండి. మీకు ఇష్టమైనదేదో ఒకటి నేర్చుకోండి. అవసరమైతే కౌన్సెలింగ్ సైకాలజిస్టును కలవండి. కొత్త విషయాలు తెలుసుకోవడం, కొత్త పనులు చేయటం, కొత్త వ్యక్తులతో పరిచయాలు ఏర్పరచుకోవడం చేయండి.

ప్రజాసేవ చేయాలానుంది

నేను రాజనీతి శాస్త్రంలో పి.జి చేశాను. రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నాను. నాకు ప్రజా సేవ చెయ్యాలనే ఆలోచనతో చిన్నప్పటి నుంచి విద్యార్థి రాజకీయాల్లో ఉండి చాలా కార్యక్రమాలు చేశాను. కానీ మా తల్లిదండ్రులు వద్దంటున్నారు. నాకు సలహా ఇవ్వగలరు.

సునీత, విజయవాడ.

మహిళలు అన్ని రంగాలలోకి అడుగు పెడుతున్నారు. కాని రాజకీయాల్లోకి వచ్చే వారు అరుదు. రాజకీయ రంగం ఒక పద్మవ్యూహం లాంటిది. స్త్రీలు రాజకీయాల్లోకి రావాలంటే ముందు ఇంట్లోనే పోరాటం ప్రారంభమవుతుంది. కానీ మీరు చిన్ననాటి నుంచి విద్యార్థి రాజకీయాల్లో ఉన్నారు. కాని రాజకీయాల్లో వాక్చాతుర్యం, చురుకుదనం, చాకచక్యం, అంగ బలం, ధన బలం ఉండాలి. సహనం, పట్టుదల ఉండాలి. ఇప్పటి పరిస్థితుల్లో నీతి, నిజాయితీ అనేది రాజకీయాల్లో ఉండటం లేదు. కాని స్త్రీలు ఎక్కువగా చేరినప్పుడు ఈ రంగంలో

కొంత మేరకయినా అవినీతిని అరికట్టవచ్చని చెప్పవచ్చు. ఇంటిని సమర్థవంతంగా నిర్వహించే స్త్రీలు చక్కగా దేశానికి కూడా ఆదర్శవంతమైన పరిపాలన అందే విధంగా చూడగలరు. మీలో ఆత్మ విశ్వాసం, అనుభవం ఉన్నాయి. కాబట్టి చక్కగా రాజకీయాల్లో నెగ్గుకు రాగలుగుతారు. అందరి సహకారాన్ని తీసుకోండి. సంఘసేవ, దేశ సేవ పట్ల మీరు అంకిత భావంతో ఉంటే ఎటువంటి ఆటు పోట్లనైనా ధైర్యంగా ఎదుర్కోగలరు. కాబట్టి మీ లక్ష్యాన్ని చేరుకునే విధంగా పని చేయండి. ఆల్ ది బెస్ట్.



ఉద్యోగం చేయాలనుంది

నేను పిజీ చేశాను. ఇద్దరు పిల్లలు, వారికి 10, 7 సంవత్సరాలు. నాకు ఉద్యోగం చెయ్యాలని ఉంది. కాని పిల్లల గురించి భయపడుతున్నాను. నా భర్త ఒప్పుకుంటాడో లేదో అనే భయం ఉంది. సలహా ఇవ్వగలరు?

మానస, ఆర్కేపురమ్.

మీలో ఉన్న సామర్థ్యాలను, సమయస్ఫూర్తిని చక్కగా ఉపయోగించుకోవచ్చు. మీ భర్తతో మాట్లాడండి. అప్పడే కదా మీకు తెలిసేది. ఇంట్లో వుండి చేసుకొనే కోర్సులు ఈ రోజుల్లో చాలా వున్నాయి. అవి నేర్చుకోండి. లేదా ఇంట్లోనే పిల్లలకు ట్యూషన్ చెప్పవచ్చు. పార్ట్ టైమ్ జాబ్ చేసుకోవచ్చు. అప్పుడు పిల్లల గురించి భయపడనవసరం లేదు. ఈ రోజుల్లో పిల్లలు చాలా తెలివిగా ఉంటున్నారు. పిల్లలతో మీ ఉద్యోగం గురించి మాట్లాడండి. వాళ్ళు అర్థం చేసుకుంటారు. మీ కుటుంబ వ్యక్తులతో కమ్యూనికేషన్ వుంటే మీరు ఉత్సాహంగా ఉద్యోగం చేసుకోగలరు.

సొరకాయ అట్లు

కావలసిన పదార్థాలు

బియ్యపు పిండి- 1 కప్పు, నాన బెట్టిన శనగపప్పు- 1/4 కప్పు, సొరకాయ తురుము-1 కప్పు, అల్లం పచ్చిమిర్చి పేస్ట్ - 2 టీ స్పూన్లు, జీరా -1 టీ స్పూను, కొత్తిమీర తరుగు, కరివేపాకు తరుగు - 1/2 కప్పు, ఇష్టపడే వారు ఉల్లి తరుగు- 1కప్పు వేసుకోవచ్చు. నూనె తగినంత, ఉప్పు తగినంత

తయారుచేసే విధానం

బియ్యపు పిండిని డిష్‌లోకి వేసుకోవాలి. దీనిలో ఉల్లి తరుగు, పచ్చిమిర్చి, అల్లం, వెల్లుల్లి పేస్ట్, జీరా, శనగపప్పు, ఉప్పు కొత్తిమీర, కరివేపాకు, సొరకాయ తరుగు వేసి తగినన్ని నీళ్ళు పోసి పూరీ పిండి మాదిరిగా కలపాలి. దీనిని చిన్న చిన్న ఉండలుగా చేసుకొని, పూరీల సైజులో తడి బట్టపై వత్తాలి. లేదా పూరీ ప్రెసర్‌లో రెండు వైపులా ప్లాస్టిక్ పేపర్లు పెట్టి నూనె రాసి, పిండి ఉండను పెట్టి వత్తినా కూడా చాలా బాగా వస్తాయి. పెనం వేడి చేసి కొంచెం నూనె వేసి వత్తిన సొరకాయ అట్లను పెనంపై వేసి ఇంకొంచెం నూనె వేసి రెండు వైపులా కాల్చి తీసి వేడిగా సర్వ్ చేయాలి. చల్లారిన తరువాత కూడా బాగుంటాయి. దీనికి చట్నీ అవసరం లేదు. కారం అన్నీ ఉంటాయి కదండీ! నెయ్యి, పెరుగుతో సర్వ్ చేస్తే పిల్లలు చాలా ఇష్టపడతారు.





నూడుల్స్

కావలసిన పదార్థాలు

నూడుల్స్- 1 పాకెట్, నూనె- 2 టీ స్పూన్లు, ఉప్పు - తగినంత, క్యారెట్ తరుగు- 1 కప్పు, క్యాబేజీ తరుగు- 1 కప్పు, కాప్సికమ్- చక్రాలు - 1 కప్పు, ఉల్లి తరుగు రింగ్స్ లేదా ఉల్లి కాడల తరుగు- 1 కప్పు, అల్లం , వెల్లుల్లి పేస్ట్ - 1 టీ స్పూన్, మిరియాల పొడి -1 /2 టీ స్పూన్, సోయాసాస్- 2 స్పూన్లు, చిల్లిసాస్- 1/2 టీ స్పూన్లు, వెనిగర్- 1 టీ స్పూన్

తయారు చేసే విధానం

నూడుల్స్‌ను ఉడికించి, చల్లని నీళ్ళు వేసి తీసి జల్లెడలో వేసి ఉంచాలి. నూనె బాండీలో వేడి చేసి, వెల్లుల్లి పేస్ట్‌ని, ఉల్లి చక్రాలను వేసి వేయించాలి. క్యారెట్లు, ఉప్పు, మిరియాల పొడి వేసి రెండు నిమిషాలు ఉడికించాలి. క్యాబేజీ తరుగు వేసి కాప్సికమ్ చక్రాలను వేసి 5 నిమిషాలు వుడికించాలి. తరువాత నూడుల్స్, వెనిగర్, సోయాసాస్, చిల్లీ సాస్‌ను కూడా వేసి కలపాలి.

ఇలా ఐదు నిమిషాలు ఉడికించాలి.

వేడిగా సర్వ్ చేయాలి.

రుచి

జున్ను పాలు లేకుండానే జున్ను

కావలసిన పదార్థాలు

మిల్క్ మెయిడ్- 2 కప్పులు, పంచదార- 1 కప్పు
పెరుగు- 2 కప్పులు, పాలు - 2 కప్పులు
యాలకులపొడి -1/2 టీ స్పూన్, జాజికాయ పొడి- చిటికెడు
మిరియాల పొడి- 1/2 టీ స్పూను

తయారు చేసే విధానం

ముందుగా పెరుగు, పంచదార, బాగా కలియబెట్టండి. ఇందులో మిల్క్‌మెయిడ్ పోసి మరింతగా కలపండి. ఆ పైన గోరు వెచ్చని పాలు, యాలకుల పొడి, జాజికాయ పొడి, మిరియాల పొడి పోసి మరోసారి కలపండి. ఈ పాలను గిన్నెలో పోసి మూత పెట్టండి. కుక్కర్‌లో గానీ, ఇడ్లీ పాత్రలో గానీ నీళ్ళు పోసి అందులో పాలగిన్నెను ఉంచండి. దీన్ని సన్నటి మంట మీద అరగంట సేపు ఆవిరిపై ఉడికించండి. చల్లారిన తరువాత గిన్నెను బోర్లిస్తే జున్ను రెడీ! జున్ను పాలు అవసరం లేకుండానే జున్ను తయార్.



క్యాబేజీ పకోడి

కావలసిన పదార్థాలు

క్యాబేజీ - 1/4, శనగపిండి- 200 గ్రాములు
బియ్యపు పిండి - 2 టీ స్పూన్లు, కారం - తగినంత
ఉప్పు తగినంత, సోడా - చిటికెడు, నూనె- 100 గ్రా॥

తయారుచేసే విధానం

ముందుగా క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. బాణలిలో నూనె కొంచెం వేసి ఈ తరుగును వేయించాలి. తరువాత దీనికి శనగపిండి, బియ్యం పిండి, కారం, ఉప్పు, చిటికెడు సోడా కలిపి ఒక బౌలులో ఉంచుకోవాలి. ఈ పిండిని కొద్దిగా తీసుకొని నూనెలో పకోడీల్లా వేయాలి. బంగారు రంగు వచ్చే వరకు వేయించుకోవాలి. ఇవి వేడి వేడిగా తింటే చాలా రుచిగా వుంటాయి.

కథా నిలయం
శ్రీకాకుళం

కొత్త పుస్తకాలు

తెర వెనుక వాస్తవాల చరిత్ర!

మన దేశంలోని దాస్య శృంఖలాలను తెగగొట్టడానికి కదం తొక్కిన పోరాట యోధుల చరిత్ర ఈ తరం వాళ్లకు అంతగా తెలియక పోవచ్చు. తెలుగు ప్రజల విప్లవ పోరాటాల చరిత్రలో తెలంగాణా సాయుధ పోరాటం ఒక మరుపు రాని అమర గాథ.

రజాకార్ల ఆకతాయి తనం, నిజాం జమానా నాటి గూండాల దుందుడుకుతనం నిరంకుశ పాలన... ఇవన్నీ ఆ తరం జన జీవితాలను కకావికలం చేశాయి.

తెలంగాణా మహారాజ వంశాలకు పురిటిగడ్డ....

వందల యుద్ధాలను కళ్ళారా చూసి కన్నీరు కార్చిన రంగభూమి..... రాజులు.... నవాబులు మామూలు ప్రజల జీవితాలను ధ్వంసం చేసేంతగా, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు విఘాతం కలిగేలా జులుం చేశారు. కర్కశంగా పరిపాలించారు. దోచుకున్నారు. తొక్కిపారేశారు.

విప్లవాగ్నులు నివురు కప్పిన నిప్పులా చరచరా పాకి భగ్గున మండాయి. ఆ అగ్ని శిఖలకు, తుపాకి గుళ్లకు బలి అయిన అమాయకుల చరిత్ర వెతికి తీసి, చక్కటి శైలిలో అందించిన రచయిత 'మల్లయ్య' ఎంతో అభినంద నీయులు.

శ్రీశ్రీ ఎప్పుడో చెప్పారు 'ఏవి తల్లీ నిరుడు కురిసిన హిమ సమూహములు' అని. త్యాగం చేసిన హిమశిఖరాలంతటి వ్యక్తి విశేషాలను ఆత్మీయంగా తలచుకోవడం, ఆదరపూర్వకంగా జ్ఞాపకం చేసుకోవడం ఈ తరం తప్పకుండా చెయ్యాలి.

భారత జాతీయోద్యమంలో విలక్షణమైనదీ, విశిష్టమైనదీ తెలంగాణా ఉద్యమం. అరవై అమరసేనానుల చరిత్ర... త్యాగాల చరిత్ర.....

ఒళ్ళు గగుర్పొడిచే రచనా శైలి... వాస్తవ వర్ణన... చదువరులను కలవర పెడుతుంది. గగుర్పాటుతో పాటు ఆవేశం, రవంత కోపంతో పాటు చిటికెడు దుఃఖాన్నీ కల్గిస్తుంది. చరిత్ర ఇది.. తెర వెనుక వాస్తవాల చరిత్ర! ఏ 'ఫీలింగైనా'... ఈ చరిత్ర తెలుసుకోవడం కంపల్సరీ'....!!

స్వాతంత్ర్య సమరంలో తెలంగాణా ఆణిముత్యాలు

రచన: మల్లయ్య

వెల:150/-, పేజీలు 280,

ప్రతులకు: అనూ ప్రచురణలు, కరీంనగర్, విశాలాంధ్ర, ప్రజాశక్తి, నవయుగ బుక్‌హౌజ్, అన్ని ప్రముఖ పుస్తక విక్రయ కేంద్రాలు.

జె.పి. వైద్య

కథా సుధ

కథా సంకలనం

సంపాదకులు: కట్టా వెంకటేశ్వరరావు (ఉష)

హాలిక కవి- సాహితీ బంధు

వెల:50/-, పేజీలు:75

ప్రతులకు:

చైతన్య భారతి, సాహితీ సంస్కృతిక పరిషత్తు, చైతన్య బుక్, మోతీనగర్, హైదరాబాద్ .

ఇదీ నడుస్తున్న చరిత్రే

పద్య సంపుటి

పెనుబోతు వెంకటేశ్వరరావు,

యుటిఎఫ్

వెల:20/-, పేజీలు:56

ప్రతులకు:

పి. కృష్ణకుమారి, బి.ఎ.,

డోర్ నెం. 13-160,

నిజాంపేట,మచిలీపట్నం.



ఆనాటి కడపను కళ్లకు కడుతుంది

'కైఫా' అంటే పారసీలో 'సమాచారం' అన్నమాట. ఆ పదం యొక్క స్త్రీ లింగ స్వరూపం 'కైఫీయత్'

'మెకంజీ' గుంటూరు ప్రాంతంలో సర్వేయర్‌గా పని చేశాడు. నెల్లూరు నుండి తూర్పు కనుమల ద్వారా రాయలసీమ ప్రాంతానికి రహదారి మార్గాల నమూనాలతో దేశ పటాలు, నైసర్గిక పటాలు కష్టపడి తయారు చేశాడు. సహకరించిన వాళ్ళూ ఉన్నారు. అయితే అదంతా జటిలమైన పని. కడప కైఫియత్తులు 1810-1812 కాలంలో సేకరించబడ్డాయి. అవి కాలగర్భంలో కలిసిపోయి, మట్టి కాకుండా కాపాడిన వాడు సి.పి. బ్రౌన్.

ఆనాటి కడప జిల్లా వాసుల ఆచార వ్యవహారాలు, సాంప్రదాయ పద్ధతులూ, సంస్కృతి, వ్యవసాయం ఇతర వృత్తి విశేషాలు ఇందులో పొందు పరచబడ్డాయి.

2070 స్థానిక చరిత్రలు, 8076 శాసన పాఠాలు, 79 దేశ పటాలు, 2630 చిత్ర పటాలు, 6218 నాణెములు, 106 శిల్ప చిత్రాలు, 40 పురాతన వస్తువులు మెకంజీ సేకరించారు.

అందుకు సహకరించిన పెద్ద మనిషి బొర్రయ్య.

అయిదో భాగంలో ధోడియం, ధర్మాపురం దగ్గర్నుంచి దేవరాయ పల్లె, రాచపల్లెలోని సనదుల నకళ్ళ దాకా పొందు పరచబడ్డాయి. పద పట్టిక సామాన్య పాఠకుల తలకెక్కదు. పురావస్తు చరిత్ర, అలనాటి రాజుల ఎడల అభిమానం ఉన్న వాళ్ళకు 'కైఫియత్'లు 'దావత్'లు కావచ్చు.

మెకంజీ కైఫీయత్తులు
(కడప జిల్లా) అయిదో భాగం
సి.పి. బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రం
యోగి వేమన విశ్వవిద్యాలయం
కడప- 516 004
పేజీలు: 288,



వెల: రూ120/-

ప్రతులకు: సి.పి. బ్రౌన్ భాషా పరిశోధనా కేంద్రం , కడప.

జె.పి.

నట్టింట్లో నీటిగుర్రం!

సినిమాల్లో ఇలాంటి సీన్లు కనిపిస్తే... యానిమేషన్ అనో త్రీడీ ఎఫెక్ట్ అనో సరిపెట్టుకుంటాం. కానీ నిజజీవితంలో తారసపడితే... ఇదిగో ఇలాగే తెగ ఆశ్చర్యపోతాం. అసలు విషయానికొస్తే... ఈ భారీ నీటిగుర్రం ఎవరో కాదు. ఫొటోల్లో కనిపిస్తున్న షిర్లీ...టోనీ జోబర్ట్ పెంపుడు జంతువు. వీరిది దక్షిణ ఆఫ్రికా. అసలు వీరికి దీన్ని పెంచుకోవాలని ఎందుకనిపించిందో తెల్సుకోవాలంటే... ఫ్లాష్‌బ్యాక్‌లోకి వెళ్లాల్సిందే. అది 2000 సంవత్సరం. ఓసారి షిర్లీ దంపతులు నది దగ్గరగా వున్న తమ పొలం చూడ్డానికెళ్లారు. అక్కడే వీరికి బుల్లి నీటిగుర్రం కనిపించింది. అప్పుడు దానికి నెలరోజుల వయసుంటుందేమో! నల్లగా నిగనిగలాడుతున్న దాన్ని చూసి వారికి వదిలిపెట్టబుద్ధికాలేదు. పైగా సమీపప్రాంతాల్లో వారికి దాని తల్లి కనిపించలేదు. ఎంతసేపు చూసినా తల్లిజాడే లేదు. అలా వదిలేస్తే ఆ పసికూనను ఏ మొసళ్లో చంపుకుతింటాయి. లేదా ఆకలికి మాడి చావాల్సిందే అనుకుని దాన్ని ఎంతో అపురూపంగా ఇంటికి తీసుకొచ్చారు. 'జెస్సికా' అని పేరు పెట్టుకున్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు అది వాళ్ల ఇంట్లోనే వుంటోంది. వారితో కలిసి డైనింగ్ టేబుల్ మీద కూర్చుని తింటుంది. వాళ్లతో పాటే ఇంట్లో అటూ ఇటూ తిరుగుతుంది. ఇప్పటికి అది పది మంచాలదాకా విరక్కొట్టుంటుంది. దాంతో మంచాలు కొనలేక షిర్లీ-టోనీలు దానికి ప్రత్యేకంగా పరుపు కొనివేశారు. ఇదిగో ఇలా వారి పెంపుడు కుక్కలతో కలిసి నిద్రపోతుంటుంది. దానికి ఉదయాన్నే చిలగడదుంపలు, ఒక బొచ్చె నిండా గోధుమతవుడు పెడతారు. దానికి ఇష్టమైన ప్రదేశం ఏంటో తెల్సా! వంటగది. అక్కడ కూర్చుని తన కిష్టమైన క్యాబేజీలు, మొక్కజొన్న పొత్తులు లాగించడమంటే ప్రాణం. భోజనం అయ్యాక కాఫీ తాగడమంటే మరీ ఇష్టం. రోజుకి ఇరవై లీటర్ల కాఫీ తాగుతుంది. అంతకాదు కుటుంబసభ్యులందరితో కలిసి టీవీకూడా చూసి ఎంజాయ్ చేస్తుంది. దీని చిలిపి చేష్టలు ఇంకా వున్నాయి. షిర్లీ వాళ్లు పెంచుకుంటున్న కుక్కలతో పోటీపడి బిస్కెట్లు లాక్కు తింటుంది. అంతేకాదు! దీనికోసం మగ నీటిగుర్రాలు వెతుక్కుంటూ వస్తాయి. కాకపోతే చిన్న చిన్న శబ్దాలు చేసి జెస్సికాను పిల్చుకెళ్తాయి. అన్నీ కలసి దగ్గర్లో వున్న నదిలో ఈత కొడుతుంటాయి!

దెబ్బకు దెబ్బ

నాంచారయ్య చిన్న వ్యాపారి. కొద్ది రోజులుగా అతని వ్యాపారం అంత బాగా లేదు. అప్పల పాలయ్యాడు. తనకు అప్పు ఇచ్చినవారు ఇంటిమీదపడి డబ్బు ఇమ్మని గొడవ చేయసాగారు.

1

ఊరివారికి మొహం చూపించ లేక... అప్పలు తీర్చలేక... ఒక ఆలోచన చేశాడు. పొరుగూరు వెళ్లి వ్యాపారం చేద్దామనుకున్నాడు. తన ఇంటిని, షాపును, మిగిలిన సరుకులను అమ్మి సొమ్ము చేసుకున్నాడు. అతని దగ్గర ఒక ఇనుప కమ్మీ వుంది. అది చాలా పెద్దగా, బరువుగా వుంటుంది. చాలా విలువైంది కూడా. దాన్ని మాత్రం అతను అమ్మదల్చుకోలేదు.

2

ఊరు వదిలి వెళ్ల బోయేముందు తన మిత్రుడు వెంకయ్యను ఓసారి కలుద్దామని వెళ్లాడు నాంచారయ్య. విషయం అంతా చెప్పి బాధపడ్డాడు. వెంకయ్యకు కూడా నాంచారయ్య వెళ్లిపోతున్నందుకు బాధగానేవుంది. చివరిసారిగా ఏదైనా సాయం కావాలంటే అడగమన్నాడు.

3

ఇనుప కమ్మీ చూపించి ...'నువ్వు దీన్ని మీ ఇంట్లో వుంచుకోగలవా! నేను ఇల్లు కూడా అమ్మడంతో దాచిపెట్టే స్థలం లేదు. దాన్ని అమ్మే ఆలోచనా లేదు. నేను తిరిగి వచ్చాక తీసుకుంటాను' అన్నాడు.

4

'తప్పకుండా మిత్రమా! మా స్టోర్ రూమ్‌లో చాలా ఖాళీ వుంది. నువ్వు తిరిగి వచ్చే వరకు దీన్ని భద్రంగా వుంచుతాను. నువ్వు ధైర్యంగా వెళ్లిరా' నమ్మకంగా చెప్పాడు వెంకయ్య.

5

వెంకయ్య, మరో ఇద్దరు స్నేహితులు చివరిసారిగా నాంచారయ్యను కౌగిలించుకొని కొత్త చోట వ్యాపారం బాగా సాగాలని కోరుకున్నారు. వారి ప్రేమ పూర్వక మాటలకు ఆనందభాష్పాలు రాలుతుండగా... వీడ్కోలు చెప్తూ వెళ్లిపోయాడు నాంచారయ్య.

6

కొత్త చోట ఇల్లింటా బట్టలు అమ్ముతూ లాభాలు గడించసాగాడు నాంచారయ్య.

7

వచ్చిన డబ్బుతో ఒక షాపు కొన్నాడు. నాణ్యమైన బట్టలను అమ్ముతుండడంతో జనాలు అతని కొట్టుకు విపరీతంగా రాసాగారు. దాంతో అతని లాభాలు మరింత పెరిగాయి.



8

ఆ లాభాలతో మరో రెండు షాపులు కొన్నాడు. ఒకసారి డబ్బు పోగుపడ్డాక పెద్దగా కష్టపడకుండా డబ్బు వచ్చి చేరుతుందికదా. నాంచారయ్య పరిస్థితి అదే ఇప్పుడు. ఆ సంతోషసమయంలో ఓసారి తన సొంత ఊరు వెళ్లి చూసి రావాలనుకున్నాడు.

9

అనుకున్నదే తడవుగా బయలుదేరి వెంకయ్యను కలిశాడు నాంచారయ్య. అతని పెద్ద పొట్ట, వెలిగిపోతున్న మొహం చూసి వెంకయ్య విషయం ఇట్టే కనిపెట్టేశాడు. విందు భోజనం పెట్టాడు నేస్తానికి.

10

విందు అయ్యాక వెళ్లబోతూ... 'వెంకయ్యా! నేను ఊరెళ్లేటప్పుడు నీకు ఇనుప కమ్మీ ఇచ్చాకదా.అది భద్రంగానే వుందికదా?' అన్నాడు. ఆ మాటతో వెంకయ్య గుండెల్లో రాయి పడింది. ఎందుకంటే ఈ మధ్య అతని వ్యాపారం బాలేక అప్పు చేశాడు. దాన్ని తీర్చడం కోసం నేస్తం దాచి పెట్టమని ఇచ్చిన కమ్మీ అమ్మేశాడు. మరి ఇప్పుడు ఏమని సమాధానం చెప్పాలో అర్థం కాలేదు వెంకయ్యకు.

11

(ఇంకావుంది)